విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 05, ఏప్రిల్ 2024

కామ్రేడ్ సుగుణమ్మ మృతి పార్టీకి తీరని లోటు-సీపీఐ పట్టణ కార్యదర్శి కె.ప్రసాద్

విశాలాంధ్ర-నంద్యాల అర్బన్: కామ్రేడ్ రెడ్డిపోగు సుగుణమ్మ మృతి సీపీఐపార్టీకి తీరని లోటని ఆ పార్టీ నాయకులు పేర్కొన్నారు. గురువారం నంద్యాల పట్టణంలోని సాయిబాబానగర్‌లో గల పార్టీ కార్యాలయంలో సీపీఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో సుగుణమ్మ మృతికి నివాళులుగా ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.సీపీఐ పట్టణ కార్యదర్శి కె.ప్రసాద్, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి.శ్రీనివాసులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు ఏ. సురేష్, మహిళా సంఘం నాయకురాలు సుశీలమ్మ, సీపీఐ నాయకులు కరీముల్లా, అజీస్‌భాష, మాబు ఖరీం, రవీంద్ర,రంగారెడ్డి, బాలస్వామి తదితర నాయ కులు నివాళులు అర్పించారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ జిల్లాలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలుగా, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శిగా ఉంటూ కొన్నేళ్లుగా అంగన్వాడీ కార్మికుల సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహిస్తూ అలుపెరుగని పోరాట యోధురాలు కామ్రేడ్ సుగుణమ్మ అన్నారు. బుధవారం మధ్యాహ్నం రెండు గంటలకు తన స్వగ్రామమైన డోన్‌లో అనారోగ్యంతో తుది శ్వాస విడవడం జరిగిందని ఆమె మరణం సీపీఐ, ఏఐ టీయూసీలకు తీరని లోటన్నారు. సుగుణమ్మ కొన్నేళ్ల నుండి ప్రజాకార్మిక సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహి స్తూ ఆప్రాంత వాసులలో ఒక గుర్తింపు ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. అటువంటి నాయకురాలు మన మధ్యలో లేకపోవడం చాలా బాధాకరణమని వారు అన్నారు.

అశ్రునివాళి అర్పించిన సీపీఐ నాయకులు

ఆత్మకూరు రూరల్ : స్థానిక సీపీఐ కార్యాలయంలో ఆపార్టీ జిల్లా కార్యవర్గ సభ్యురాలు ఆర్. సుగుణమ్మకి అశ్రునివాళి అర్పించి ఏఐటీయూసీ నాయకులు చాంద్ బాష, లల్లు, సీపీఐ తాలూకా కార్యదర్శి టీ.ప్రతాప్, పట్టణ కార్యదర్శి ఎస్.అహమ్మద్ హుస్సేన్, కొత్తపల్లి మండల కార్యదర్శి కె.వెంకట శివుడులు పూలమాలు వేసి నివాళులు అర్పించారు. కార్య క్రమంలో షబ్బీర్, షైక్షవాలి, చాంద్, సయ్యద్, మాబాష, రసూల్, హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్ దారులకు ఇంటి వద్దకే పెన్షన్ సదుపాయాలు కల్పించాలి

ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి జి.నాగరాముడు

విశాలాంధ్ర-నంద్యాల: పెన్షన్‌దారులకు ఇంటి వద్దకే పెన్షన్ సదుపాయాలు కల్పించాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి జి. నాగరాముడు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సామాజిక పెన్షన్ లబ్ధిదారులకు ఫించన్ పంపిణీపై ఎలాంటి సమాచారం లేకపోవడంతో లబ్ధిదారులు ఆందోళనకు గురవుతున్నారని పెన్షన్ల పంపిణీపై లబ్ధిదారులకు సమాచారం ఇవ్వటానికి ప్రభు త్వం గ్రామ,పట్టణాల్లో మైక్‌ద్వారా సచివాలయ ఉద్యోగస్తుల ద్వారా సమాచారం పెన్షన్ దారులకు చేరువయ్యేలా తెలియజేయాలని జి.నాగరాముడు పేర్కొన్నారు. నంద్యాలలోని స్థానిక సీపీఐ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమా వేశం జరిగింది. ఈసందర్భగా ఆయన మాట్లాడుతూ ఎన్ని కలు జరుగుతున్న నేపథ్యంలో పెన్షన్ దారులకు పూర్తి అన్యాయం జరిగే పరిస్థితి ఏర్పడుతుందని పెన్షన్ దారులు ఆందో ళనకు గురవుతున్నారని, ఎంతోమంది పెన్షన్ దారులు పెన్షన్‌తో ఉపాధిని గడుపుతున్న నేపథ్యంలో ఇంతవరకు పెన్షన్లు మంజూరు చేయక పోవడంతో ఎంతో ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో తక్షణమే ప్రభుత్వ యంత్రాంగం కల్పించుకొని పెన్షన్ లబ్ధిదారులకు న్యాయం చేసే విధంగా పెన్షన్ దార్ల ఇంటివద్దకే పెన్షన్ సదుపాయాలు కలిపించే విధంగా ప్రభుత్వ యంత్రాంగం తక్షణమే చర్యలుతీసుకొని ఆకార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయ కులు విష్ణు, రవి, సురేష్, బాలు, తదితరులు పాల్గొన్నారు.

నంద్యాలలో భానుడి ప్రతాపం

విశాలాంధ్ర-నంద్యాల అర్బన్ : రోజు రోజుకు ఎండలు తీవ్రతరం అవుతున్నాయి. దీంతో పగటి ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. ఉదయం 10గంటలు దాటిన తర్వాత ఇంటి నుంచి బయటకు రావాలంటే జనం భయపడుతున్నారు. గురువారం నంద్యాల పట్టణంలో 41 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది. దీంతో పట్టణంలోని ప్రధాన రహదారులు జన సంచారం లేక నిర్మానుష్యంగా కనిపించాయి. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఎండవేడిమి ఒకేవిధంగా ఉంది. దీంతో పట్టణంలోని వీధులన్నీ ఖాళీగా కనిపించాయి. వివిధ పనుల నిమిత్తం నంద్యాల పట్టణానికి వచ్చిన ప్రజలు ఎండ వేడిమి కి తట్టుకోలేక రహదారుల పక్కన ఉన్న చెట్లకింద నీడ ఉన్న ప్రాంతంలో సేదతీరుతూ కనిపించారు. ప్రజలు ఎండను తట్టుకోలేక కొబ్బరి బోండాలు, పళ్ళ రసాలు, చెరుకురసం, లస్సి, మజ్జిగ వంటివి తాగుతూ సేదతీరుతూ కనిపించారు.

నిజం గెలవాలి పర్యటనను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-నంద్యాల: రాష్ట్రవ్యాప్తంగా నారా భువనేశ్వరి చేపట్టిన నిజంగెలవాలి కార్యక్రమం నంద్యాలకు విచ్చేస్తున్న తరుణంలో నిజం గెలవాలి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఫరూక్ మాట్లాడుతూ నారా భువనేశ్వరి ఈనెల 4న రాత్రి ఎస్.ఎస్. ఫంక్షన్ హాల్‌లో బస చేస్తారన్నారు. 5న ఉదయం 10 గంటలకు ఎస్ఎస్ ఫంక్షన్ హాల్ నుంచి బయలుదేరి 34వ వార్డు వెంకటాచలం కాలనీకి చేరుకొని చంద్రబాబు అరెస్ట్ అయ్యారనే వార్త విని మరణించిన వారి కుటుంబాన్ని పరామర్శించి, అక్కడినుంచి 11 గంటలకు 13వ వార్డుకు చేరుకొని అక్కడ కూడా మరణించిన మరో కుటుంబాన్ని పరామర్శిస్తారన్నారు. 11:45 కు మహానందికి బయలుదేరుతారని తెలిపారు. 6న ఉదయం 10 గంటలకు ఎస్ఎస్ ఫంక్షన్‌హాల్‌లో మహిళలతో ముఖాముఖి ఉంటుందని అనంతరం పాణ్యం బయలుదేరుతారన్నారు.ఈయాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

మహారాష్ట్ర, కర్ణాటక భక్తులకు మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర-ఆత్మకూరు టౌన్: ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీశైల క్షేత్రానికి భగభగ మండే ఎండల సైతం లెక్కచేయకుండా మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రల నుండి కాలినడకతో వస్తున్న భక్తులకు మానవత్వ దృక్పథంతో ఆత్మకూరు పోలీస్ వారి ఆధ్వర్యంలో భక్తుల కోసం చల్లని మజ్జిగ ప్యాకెట్లు ఆత్మకూరు డిఎస్పి ఏ. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కాలినడకన పోయే భక్తులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు.ఆత్మకూరు టౌన్ సీఐ లక్ష్మీనారాయణ, ఆత్మకూరు రూరల్ సీఐ నాగభూషణ్, ఎస్సై నారాయణరెడ్డి పాల్గొన్నారు.

గొడిగనూరులో వైసీపీ ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర-చాగలమర్రి : అధికార పార్టీ వైసీపీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డిని మరోమారు గెలిపించుకుందామని ఆయన సోదరి గంగుల అవంతికారెడ్డి కోరారు. గురువారం మండలంలోని గొడిగనూరులో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఇంటింటి ప్రచారం కు విచ్చేసిన గంగుల అవంతికారెడ్డికి ఎంపీటీసీ పత్తి నారాయణ,సర్పంచ్ సంజీవ రాయుడు లు గజమాలతో ఘన స్వాగతం పలికారు.అనంతరం ఇంటింటికి వెళ్ళి ఫ్యాన్‌గుర్తుకు ఓటేసి తన సోదరున్ని అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.కార్యక్రమంలో ఎంపీపీ రామిశెట్టి వీరభద్రుడు, మండల కన్వీనర్ కుమార్ రెడ్డి,రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి రమణ, జిల్లా సేవాదల్ అధ్యక్షుడు గణేష్‌రెడ్డి, శేషు రమేష్, సింగల్ విండో డైరెక్టర్ శ్రీనివాసులు, మనోహర్‌రెడ్డి, తులసన్న, జమాల్ వలి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ చేసిన టీడీపీ
మజ్జిగ..చలివేంద్రం ఏర్పాటు చేసిన వైసీపీ

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల కేంద్రంలోని ఆయా సచివాలయాల్లో పెన్షన్ల కోసం వచ్చిన లబ్ధిదారులకు తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత మాజీ జడ్పిటిసి యామాగురప్ప మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యామ గుర్రప్ప మాట్లాడుతూ 3 వ తేదీ నుండి పెన్షన్ పంపిణీ చేస్తున్న ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా సరైన వసతులు కల్పించకపోవడం వల్ల కొందరు ఇటీవల మృతి చెందిన సంఘటన విధితమే అన్నారు. ఈ సందర్భంగా పెన్షన్ దారులు వడదెబ్బకు గురికాకుండా ఉండేందుకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేసినట్లు తెలిపారు. ఆయన వెంట టిడిపి మాజీ వార్డు మెంబర్ సగ్గేల నాగ లింగమయ్య, టిడిపి నాయకులు కార్యకర్తలు.పాల్గొన్నారు.

మజ్జిగ..చలివేంద్రం ప్రారంభించిన వైసీపీ

మండల పరిధిలోని యర్రగుంట్ల మేజర్ పంచాయతీ గ్రామంలో ఉచిత మజ్జిగ చలివేంద్రాన్ని వైసీపీ నాయకులు ప్రారంభించారు.ఈకార్యక్రమంలో మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు కృష్ణారెడ్డి, రాజారెడ్డి బదాలాల్, పురుషోత్తం ఇతర వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చాగలమర్రి కార్యనిర్వహణాధికారిగా ప్రకాశం

విశాలాంధ్ర-చాగలమర్రి : చాగలమర్రి మేజర్ గ్రామ పంచాయతి కార్యదర్శిగా ప్రకాశం గురువారం బాధ్యతలు చేపట్టారు.బనగానపల్లె మండలం మీరాపురంలో గ్రేడ్-2 పంచాయితీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తూ ఇటీవలే పదోన్నతి పొంది గ్రేడ్ 1 పంచాయితీ కార్యదర్శి గా పదోన్నతిపై చాగలమర్రికి బదిలీ అయ్యారు. అందరి సహకారంతో మేజర్ గ్రామపంచాయతీని అభివృద్ధి చేస్తామని,అలాగే పంచాయతీ పరధిలో పారిశుద్ధ్యము మెరుగుకు కృషి చేస్తామని ప్రకాశం వివరించారు.

అశ్శనయనాలతో ఆర్.సుగుణమ్మ అంత్యక్రియలు-తరలివచ్చిన రాష్ట్ర నేతలు

విశాలాంధ్ర-డోన్ : అశ్శనయనాల మధ్య కామ్రేడ్ ఆర్.సుగుణమ్మ అంత్య క్రియలు జరిగాయి. కడసారి చూపుకోసం బంధువులు.. తోటి అంగన్వాడి కార్యకర్తలు,ఆయాలు, ఐసీడియస్‌అధికారులు, సీపీఐ, ఏఐటీయూసీ రాష్ట్ర నేతలు కదలి వచ్చారు.ఆమె పనిచేసే అంగన్వాడి సెంటర్ నుండి అధికసంఖ్యలో మహిళలు తరలివచ్చి ఆమె మృత దేహాన్ని చూసి కన్నీటి పర్యంతమయ్యారు. ఆమె కుటుంబం కోసమే కాకుండా సమాజం కోసం పనిచేసిందని గుర్తు చేసుకున్నారు.

తరలి వచ్చిన సీపీఐ, ఏఐటీయూసీ రాష్ట్ర నేతలు

నంద్యాల జిల్లా కార్యవర్గ సభ్యురాలు ఆర్.సుగుణమ్మ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఆమె అంత్యక్రియలు మంగళవారం డోన్ పట్టణంలోని క్రిస్టియన్ స్మశానవాటికలో నిర్వహించారు. ఆమె మృతిచెందిన విషయం తెలుసుకున్న సీపీఐ,ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు తరలివచ్చారు. ఆమె మృదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు, ఏఐటీయూసీ రాష్ట్రనాయకులు మనోర్ మాణిక్యం, ఏఐవైఎఫ్ రాష్ట్రకార్యదర్శి, సర్పంచు లెనిన్‌బాబు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడులు మాట్లాడుతూ కామ్రేడ్ సుగుణమ్మ చదువుకునే రోజుల్లోనే సీపీఐకి ఆకర్షితురాలైందన్నారు. ఐసిడిఎస్‌లో ఉద్యోగం వచ్చినప్పటికీ, ఆమె అంగన్వాడి వర్కర్స్ యూనియన్‌లో పని చేస్తూ తోటి ఉద్యోగుల కోసం ఎన్నో ఉద్యమాలు నిర్వహించిందన్నారు. అంగన్వాడి కార్యకర్తలు ఎదుర్కొన్న సమస్యల పరిష్కారం కోసం ఆమె అనేక ఉద్యమాలు నడిపిందన్నారు. అంగన్వాడి కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని రెండు నెలల క్రితం నిర్వహించిన సమ్మెలో ఆమె కీలకపాత్ర పోషించిందన్నారు. సీపీఐ పార్టీ, ఏఐటీయూసీ రాష్ట్ర పిలుపుమేరకు అనేక ఉద్యమాలు ప్రజల శ్రేయస్సు కొరకు ఎన్నో ఉద్యమాలు చేసిందన్నారు. ఉద్యమాల పనిచేసే సమయంలో పోలీస్ అధికారులను సైతం లెక్కచేయకుండా పోరాటం చేసేదని కొనియాడారు. ఆమె మృతి సీపీఐ, ఏఐటీయూసీలకు తీరని లోటన్నారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబాఫకృద్దీన్,కార్యవర్గ సభ్యులు కౌన్సిలర్ సుంకయ్య, రాధాకృష్ణ, మోటారాముడు, సీపీఐ పట్టణ, మండల కార్యదర్శి పులి శేఖర్, నారాయణ, కే.నాగరాజు, జిల్లా నాయకులు మునెప్ప, అజయ్‌బాబు, చంద్రశేఖర్, లక్ష్మీనారాయణ, సర్పంచు రావిమోహన్,శ్రీనివాసులు,రమేష్ బాబు, అబ్బాస్, పుల్లయ్య రనథ్ యాదవ్, గిడ్డమ్మ,లక్ష్మిదేవి, సమీమ్ బేగం, జులేఖ తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్ దారులను ఇబ్బందులు పెట్టడం తగదు - సీపీఐ

విశాలాంధ్ర-జూపాడుబంగ్లా: రాష్ట్ర వ్యాప్తంగా పెన్షన్ దారులను ఎన్నికల నిబంధనల మేరకు వృద్ధులు, వికలాంగులు, ఇతర పెన్షన్ దారులకు పెన్షన్ అందించడంలో ప్రభుత్వం తీవ్రజాప్యం చేస్తూ వారిని అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేయడం తగదని సీపీఐ జిల్లా నాయకులు ఎం. రమేష్ బాబు విమర్శించారు. గురువారం స్థానిక సీపీఐ కార్యాలయంలో వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్ దారులు తీవ్ర ఇబ్బందుల గురవుతున్నారనీ మూడో తేదీన సచివాలయం వద్ద పెన్షన్ అందిస్తారని ప్రచార మధ్యమాల్లో తెలుసుకొని కొంతమంది పెన్షన్ దారులు తీవ్ర ఎండల్లో వచ్చి సచివాలయంలో ఎదురుచూస్తున్నారనీ వారిని పట్టించుకోవడంలో అధికారులు విఫలం చెందారన్నారు. ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో పెన్షన్‌పై ఆధార పడి జీవిస్తున్న వృద్ధులపరిస్థితి దయ నీయంగా మారిందన్నారు. పెన్షన్ ఎప్పుడు పంపిణీ చేస్తారో తెలియక ఎండలో పడిగాపులుగాస్తు ఎదురుచూస్తున్నారని పెన్షన్ దారుల కష్టాలకు వైసీపీ, టీడీపీ పార్టీలే బాధ్యత వహించాలన్నారు. సచివాలయాల ముందు ఎండల్లో నిలబడి తాగడానికి నీళ్ళు లేక అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. సచివాలయాలకొచ్చే వారి సౌకర్యార్థం కోసం సచివాలయాల ముందు చలివేంద్రాలు, టెంట్లు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. సమావేశంలో సీపీఐ నాయకులు నరసింహ, బాషా, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

బీసీలను హత్య చేయించిన ఘనత వైసీపీ ప్రభుత్వానిదే..మండ్లెంలో జయహో టీడీపీ నేతలు

విశాలాంధ్ర-జూపాడుబంగ్లా: వైసీపీ అధికారం చేపట్టిన నాటి నుండి 74 మంది బీసీలను హత్య చేయించిన ఘనత వైసీపీ ప్రభుత్వానికే దక్కు తుందని టీడీపీ నేతలు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మండల పరిధిలోని మండ్లెంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో జయహో బీసీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం మండ్లెలో జయహోబీసీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ గౌరు వెంకటరెడ్డి, మాండ్ర లింగారెడ్డి, టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గిత్త జయసూర్య, జనసేన నాయకులు రవికుమార్, బిజెపి నాయకులు లక్ష్మన్న హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాలతో పాటు బీసీల అభివృద్ధికి కృషి చేస్తూ వారిని ఆదుకునేది టీడీపీయేనన్నారు.నవరత్నాల పేరుతో ప్రజలను మభ్యపెట్టి అబద్ధపు మాయమాటలతో జగన్మోహన్‌రెడ్డి ప్రజలను నమ్మించారన్నారు. ప్రతి ఏటా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తానని చెప్పి విద్యార్థుల భవిష్యత్తు నాశనం చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. ఒక ఛాన్స్ ఇవ్వడంతో రాష్ట్రంను 20 ఏళ్ల అభివృద్ధి వెనక్కి వెళ్లిందని వారు అన్నారు. వైసీపీ ప్రభుత్వం బీసీలకు ఎలాంటి ప్రాధాన్యతా ఇవ్వకుండా, బీసీలకు అందించే సంక్షేమ పథకాలు, ఆదరణ పథకాలను రద్దు చేసిన ఘనత జగన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. వైసీపీ పాలనలో 74 మంది బీసీల హత్య చేయబడ్డారని హత్య చేసిన వారిపై ఎటువంటి చర్యలుతీసుకోలేదని వారన్నారు. రాబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటేసి చంద్రబాబును సీఎంగా చేసుకోని గిత్త జయసూర్యను ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని వారు ప్రజలకు పిలుపునిచ్చారు.కార్యక్రమంలో మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్, క్లస్టర్ ఇంచార్జ్ గిరీశ్వర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ కృపమ్మ, నాయకులు శ్రీనివాసులు, రవికాంత్, రవికుమార్ యాదవ్, షాలు, పెద్దన్న, సుధాకర్, శేఖర్, రమణారెడ్డి టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన నారా భువనేశ్వరి

విశాలాంధ్ర-పాణ్యం: నారా చంద్రబాబు నాయుడు అరెస్టు కావడంతో రాష్ట్ర వ్యాప్తంగా చంద్రబాబు అరెస్ట్ తట్టుకోలేక మృతి చెందిన అభిమాన కుటుంబాలను చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి పరామర్శించి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని భూపనపాడులో టీడీపీ కార్యకర్త శివరాముడు మృతిచెందడంతో వారి కుటుంబాన్ని గురువారం నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా నారా భువనేశ్వరి పరామర్శించడం జరిగింది. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన కుటుంబాలను ఆదుకోవాల్సిన బాధ్యత తెలుగుదేశం పార్టీ పైన ఉందని అన్నారు. అందులో భాగంగా వారి కుటుంబాలకు ఆర్థిక భరోసాతో పాటు కొండంత ధైర్యం చెప్పి వారి కుటుంబాలను పరామర్శించడం జరిగింది అన్నారు.కార్యక్రమంలో నంద్యాల పార్లమెంటు టీడీపీ అభ్యర్థి బైరెడ్డి శబరి,పాణ్యం ఎమ్మెల్యే అభ్యర్థి గౌరు చరితారెడ్డి,నంద్యాల టీడీపీ జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్,మండల టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

15వ వార్డులో బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి సమక్షంలో వైసీపీలోకి

విశాలాంధ్ర-నందికొట్కూరు: సంక్షేమ బాటసారి సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి పిలుపునిచ్చారు. నందికొట్కూరు లోని కర్నూలు రోడ్డు బి.ఆర్.ఆర్ నగర్ నందు శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి సమక్షంలో గురువారం వైసీపీలో చేరిన సెంట్రింగ్ వలి, వెంకటస్వామి వారితో పాటు 200 కుటుంబాలు చేరారు.ఈ సందర్భంగా వారికి వైసీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి సమక్షంలో వైసీపీలో చేరిన 15వ వార్డు నాయకులు సెంట్రింగ్‌వలి, వెంకటస్వామి, ఇస్మా యిల్, నూనెభాష, పూలభాష, ఆయూబ్ మహబూబ్ భాష,వలి, ముజీబ్, షేక్షావలి, షేక్షా, మహమ్మద్‌రఫీ, బషీర్, మహమ్మద్‌రఫీ,అబ్దుల్లా, మౌలాలి, అబ్దుల్ కలాం భాష, షారుక్, సందీప్, మహేష్, సంతోష్, యక్షిత్ తదీతరులు చేరారు. మున్సిపల్ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు మన్సూర్, వార్డు కౌన్సి లర్ కె.క్రిష్ణవేణమ్మ, ఇంచార్జ్ బ్రహ్మయ్య ఆచారి, రాష్ట్ర ఉర్దూ అకా డమీ డైరెక్టర్ సుకూర్ మియ్య, మైనారిటీ జోనల్ ఇంఛార్జి అబూబక్కర్, మాజీ కో-ఆప్షన్ సభ్యులు జబ్బార్, జిల్లాఎక్జిక్యూటివ్ మెంబర్ ఉస్మాన్ బేగ్, మాజీ మార్కెట్ యార్డు వైస్‌చైర్మన్ రమేష్‌నాయుడు, ఆర్టీసి బాబు, గోవింద రెడ్డి, కౌన్సిలర్ కాటెపోగు చిన్నరాజు తదితరులు పాల్గొన్నారు.

31వార్డులో రూ.21కోట్ల సంక్షేమాభివృద్ధి పనులు-ఎమ్మెల్యే శిల్పా

విశాలాంధ్ర-నంద్యాల: 31వార్డులో రూ.21కోట్ల సంక్షేమాభివృద్ధి పనులు చేసామని ఎమ్మెల్యే శిల్పా రవి పేర్కొన్నారు. నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 31వార్డు ములసాగరంలో కౌన్సిలర్ అనురాధ, వార్డుఇంచార్జ్ భాస్కర్ రెడ్డిల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ మంచి చేసిన వారిని ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. మంచి చేసిన వారినే ఎన్నుకోండి తప్పుడు వాగ్దానాలతో వచ్చేవారిని తరిమికొట్టండని ఎమ్మెల్యే శిల్పారవి పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 25 ఏళ్లుగా చేస్తున్న సేవా కార్యక్రమాలపై తెలుగుదేశం నాయకులు కోర్టులకు వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే మైనారిటీలకు 4 శాతం రిజర్వేషన్ తొలగిస్తారని పేర్కొన్నారు. ప్రజలకు మంచి చేసి ఉంటే భయం ఎందుకు అన్ని పార్టీలతో పోతే అని నిలదీశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా, రాష్ట్ర ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కౌన్సిలర్ దేశం సులోచన, మున్సిపల్ వైస్ చైర్మన్లు, మాజీ కౌన్సిలర్ వెంకటసుబ్బయ్యగౌడ్, మాజీ కౌన్సిలర్ పుల్లమ్మ, వెంగల్‌రెడ్డి, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

సోషల్ మీడియా ట్రోలింగ్‌లపై పోలీసుల ఆంక్షలు

విశాలాంధ్ర-శిరివెళ్ల : సోషల్ మీడియా గ్రూపులు ప్రజాసంఘాల గ్రూపులు జర్నలిస్టుల గ్రూప్‌లలో ట్రోలింగ్ అవుతున్న సమాచారంపై పోలీసులు ఆంక్షలు విధించారు. రెచ్చగొట్టే విదానాల పై ఆయా వాట్సప్ ఇన్స్టాగ్రామ్ గ్రూప్ టెలిగ్రాం తదితర గ్రూప్ అడ్మిన్ లు అప్రమత్తంగా ఉండాలని శిరివెళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రబాబు, సబ్ ఇన్స్పెక్టర్ సురేష్ లు హెచ్చరికలు జారీచేశారు.సోషల్ మీడియా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మరియు విలేకరుల గ్రూపు అడ్మిన్‌లకు స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో సోషల్ మీడియా ట్రోలింగ్‌లపై చట్టపరమైనటువంటి చర్యల గురించి అవగాహన కల్పించారు.ఎన్నికల కోడ్ నిబంధనలు ప్రకారం సోషల్ మీడియాలో వ్యక్తుల మనోభావాలు కించపరిచే విధంగా పోస్టులు పెట్టరాదన్నారు.కుల మత వర్గ రాజకీయ పార్టీల గురించి కించపరిచే విధంగా అవమానకరంగా విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా వ్యక్తుల మనోభావాలకు స్వేచ్ఛకు భంగం కలిగే విధంగా గ్రూపులలో పోస్టులు పెడితే గ్రూప్ అడ్మిన్ల బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. చట్టపరమైన కేసులు నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న కారణంగా గ్రూప్ లలో కాంట్రవర్సీ వ్యక్తిగత విషయాలకు దూరంగా ఉండాలని పోలిస్ అధికారులు సూచించారు.

మోటార్ సైకిల్‌పై నుంచి పడి మహిళకు గాయాలు

విశాలాంధ్ర-రుద్రవరం: మండల పరిధిలోని ఆర్.నాగులవరం గ్రామ సమీపంలో మోటార్ సైకిల్ పైనుంచి పడి ఓ మహిళకు గాయాలయ్యాయి. గురువారం గ్రామస్తుల వివరాల మేరకు గోనంపల్లికి చెందిన ప్రసన్న మోటార్‌సైకిల్ పై వెళ్తూ మలుపు దగ్గర ప్రమాదవశాత్తు కింద పడిందన్నారు. ఈ ప్రమాదంలో ఆమెకు గాయాలు కావడంతో 108 వాహనం ద్వారా నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు గ్రామస్తులు తెలిపారు.

మీర్జాపురం వాసులు టీడీపీలోకి

విశాలాంధ్ర-కొలిమిగుండ్ల : మండలంలోని మీర్జాపురం గ్రామానికి చెందిన పలువురు వైసీపీని వీడి మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో గురువారం చేరారు. గ్రామానికి చెందిన రంగస్వామి, నరసింహుడు వెంకట నరసింహనాయుడు, కంబగిరి రాముడు వెంకటరాముడు పాండు బాలాంజనేయులు దస్తగిరి తదితర 12 కుటుంబాలకు చెందిన వారు బనగానపల్లెకు వెళ్లి చిన్నపరెడ్డి ఆధ్వర్యంలో మాది ఎమ్మెల్యే బీసీ సమక్షంలో కండువా కప్పుకున్నారు. వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమం లేకుండా పోయిందని, టీడీపీ అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్ పథకాలను అమలుచేసి అభివృద్ధికి పాటుపడతామని మాజీ ఎమ్మెల్యే బీసీ తెలిపారు.

సచివాలయాల్లో పింఛన్ల పంపిణీతో తప్పని తిప్పలు

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలో వాలంటీర్ల ద్వారా పింఛన్లు పంపిణీ ఎన్నికల కమిషన్ ఈసీ నిలిపివేయడంతో మండలంలో పింఛన్లను గ్రామ సచివాలయంలో పంపిణీ చేయడంతో వికలాంగులు వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పింఛన్ దారులు వాపోతున్నారు. ఉదయం నుంచి సచివాలయాల వద్దకు చేరుకున్న అవ్వ తాతలు వికలాంగులు తోపులాటతో ఎండలో నిలబడి చాలా ఇబ్బంది పడుతున్నామని పింఛన్ దారులు చెబుతున్నారు. గత ఐదేళ్ల నుంచి వాలంటీర్ ద్వారా ప్రతి నెల ఒకటో తారీఖున తెల్లవారకముందే వాలంటీర్లు పింఛన్లు పంపిణీ చేస్తుండే వాళ్ళని ఇప్పుడు వాలంటీర్లను పింఛన్ల పంపిణీ బాధ్యత నుంచి తప్పించడంతో వృద్ధులు వితంతువులు వికలాంగులు ఉదయం నుంచి సచివాలయాలకు వెళ్లి అక్కడ పింఛన్ల కోసం ఎండల్లో నిలబడి ఎదురు చూడాల్సి వస్తుందని పింఛన్దారులు వాపోతున్నారు. సచివాలయ సిబ్బంది ద్వారా ఇంటి వద్దకే పింఛన్ల పంపిణీ చేయాలని వారు చెబుతున్నారు.

మనోభావాలను దెబ్బ తీసే విధంగా పోస్టులు పెడితే చర్యలు తప్పవు

విశాలాంధ్ర-రుద్రవరం: సోషల్ మీడియాలో ఇతరుల మనోభావాలను దెబ్బతీసే విధంగా పోస్టులు పెడితే అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు పూర్తి బాధ్యత గ్రూపు అడ్మినర్లే వహించాల్సి ఉంటుందని సిరివల్ల సిఐ చంద్రబాబు అన్నారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఆయన సోషల్ మీడియా గ్రూప్ అడ్మిన్‌లతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సోషల్ మీడియాలో మతము, కులము, రాజకీయపరంగా ఇతరులను కించపరిచే విధంగా పోస్టులను పెట్టడం, ఇతరుల మనోభావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడడం లాంటి పోస్టులను పెట్టినట్లయితే అలాంటి వారితో పాటు అడ్మిన్ పై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. గ్రూపులలో ఇలాంటి పోస్టులు రాకుండా గ్రూపు అడ్మినర్లు తగు జాగ్రత్తలు పాటించాల్సి ఉందన్నారు. అనంతరం గ్రూపు అడ్మిన్ లకు నోటీసులు అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఏ ఎస్సై భూపాల్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 05, ఏప్రిల్ 2024

ఎన్నికల నిర్వహణకు తగు చర్యలు తీసుకుంటున్నాం-జిల్లా కలెక్టర్ డా.జి.సృజన

విశాలాంధ్ర బ్యూరో-కర్నూలు : ఎన్నికల నిర్వహణకు అవసరమైన తగుచర్యలు తీసుకుంటామని రాజకీయ పార్టీ ప్రతినిధులకు జిల్లా ఎన్నికలఅధికారి/జిల్లా కలెక్టర్ డా.జి.సృజన తెలియజేశారు.గురువారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో ఎన్నికల ప్రవర్తనా నియమావళి తదితర అంశాలపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఫార్మ్-6, 8 లను ఏప్రిల్ 16 వరకు స్వీకరించి వాటిని ఏప్రిల్ 25వ తేది నాటికి డిస్పోజ్ చేయడం జరుగుతుందన్నారు. ఎంసిసికి సంబంధించి ఇప్పటి వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పాటించని 32 మంది ఉద్యోగస్తులపై చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఎగ్జిట్/ఒపీనియన్ పోల్స్ నిర్వహించకూడదన్నారు. ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఎపిక్ కార్డుకి బదులుగా 12 వివిధ గుర్తింపు కార్డులైన ఆధార్‌కార్డు, ఎంఎన్ఆర్‌జీఏ జాబ్‌కార్డు, పోస్టాఫీస్ లేదా బ్యాంక్‌జారీ చేసిన ఫొటోతో ఉన్న పాస్‌బుక్, కార్మిక మంత్రిత్వ శాఖ జారీ చేసి న హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్‌కార్డు, ఆర్‌జీఐ జారీ చేసిన స్మార్ట్‌కార్డు, ఇండియన్ పాస్ పోర్టు, ఫొటోతో కూడిన పింఛన్ మంజూరు డాక్యుమెంట్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ కార్డు, ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీలు జారీ చేసిన అధికార గుర్తింపు పత్రం, విభిన్న ప్రతిభావంతుల ఐడెంటిటీ కార్డు, ఏదైనా ఒక గుర్తింపు కార్డులను తీసుకొని పోలింగ్ కేంద్రంలో చూపించి ఓటు హక్కు వినియోగించుకోవచ్చన్నారు. ఎపిక్‌కార్డులకు సంబంధించి ఇప్పటి వరకు 2లక్షల 65వేలు ప్రింట్ చేయడం జరిగిందన్నారు, ఇంకొక60వేలు ప్రింటంగ్‌లోఉన్నాయన్నారు. వీటిలో 2.40 లక్షలు పోస్టల్ శాఖ ద్వారా డెలివరీ చేయడం జరిగిందని, ప్రింటింగ్‌లో 60 వేలు, మిగిలిన 20 వేలు ఎపిక్ కార్డులను కూడా త్వరితగతిన పంపిణీ చేసేలాచర్యలు తీసుకుంటామన్నారు.కౌంటింగ్, స్ట్రాంగ్ రూమ్‌కుసంబంధించి రాయలసీమ యూనివర్సిటీలో ఇంజనీరింగ్ బ్లాక్ లో 4 నియోజకవర్గాలు, లైఫ్ సైన్సెస్ బ్లాక్ లో 2 నియోజకవర్గాలు, లైబ్రరీలో 2 నియోజకవర్గాలు ఏర్పాటుకు సంబంధించిన ఎన్నికల కమీషన్‌కు ప్రతిపాదనలు పంపండి జరిగిందని వారి నుంచి ఆమోదం రాగానే ఏరూమ్ ఏ నియోజకవర్గానికి అనేది తెలియజేస్తామన్నారు. జిల్లాలో ఎన్నికల విధులు నిర్వహించేందుకు సరిపడా పిఓలు, ఏపిఓలు (ప్రభుత్వ ఉద్యోగులు) ఉన్నారా లేదా అని ఎన్ఐసి ద్వారా ట్రయిల్ రన్ నిర్వహిస్తామన్నారు. పిఓలకు, ఏపిఓలకు ఇది వరకే శిక్షణ ఇవ్వడం జరిగిందని, ఓపిఓలకు శిక్షణ ఇవ్వాల్సి ఉందన్నారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఇప్పటి వరకు కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగస్తులకు అనుమతి లేదన్నారు. పోస్టల్ బ్యాలెట్ కు సంబంధించి ఎన్నికల విధులలో ఉన్న వారితో పాటు అత్యవసర సర్వీసులైన 33 శాఖలకు చెందిన వారికి పోస్టల్ బ్యాలెట్ అందజేయడం జరుగుతుందన్నారు. 85 సం.లు, విభిన్న ప్రతిభావంతులైన ఓటర్లకు సంబంధించి హెూం ఓటింగ్ కు ఎన్నికల కమీషన్ ఆదేశాల ఇచ్చినందున, సదరు అవకాశాన్ని ఎవ్వరూ దుర్వినియోగ పరచకుండా నిజంగా ఓటర్లు ఇంటి నుంచి రాలేరా అనే దానిపై సర్వే చేయించి నిర్ధారణ చేసుకున్న తరువాత మాత్రమే ఆర్ఓ ద్వారా వారికి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పిస్తామన్నారు. అందుకు సంబంధించిన సర్వేను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామని, ఇందుకు రాజకీయ పార్టీ ప్రతినిధులు కూడా సహకరించాలన్నారు.ఈవిఎం గోడౌన్ లో ఏప్రిల్ 12న ఈవిఎం మిషన్ల మొదటి విడత సంబంధించి ర్యాండమైజేషన్ చేయడం జరుగుతుందని, సదరు ప్రక్రియలో ఈవిఎంమిషన్లను నియోజకవర్గాలకు కేటాయించడం జరుగుతుందన్నారు. అందుకు సంబంధించి రాజకీయ పార్టీ ప్రతినిధులు మొత్తం ప్రక్రియ పూర్తి అయ్యేంత వరకు అందుబాటులో ఉండాలన్నారు.అనంతరం రాజకీయ పార్టీ ప్రతినిధులు అనుమతుల జారీ విషయంలో జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు విన్నవించారు.సమావేశంలో డిఆర్ఓ మధుసూదన్ రావు, వైయస్సార్సీపి స్టేట్ లీగల్ సెల్ జనరల్ సెక్రెటరీ కె.పుల్లారెడ్డి, తెలుగుదేశం పార్టీ ప్రతినిధి చంద్రహాస్, బిజెపి జిల్లా జనరల్ సెక్రెటరీ బి.కోటేశ్వర్లు, సీపీఐ ప్రతినిధి కె.వి.నారాయణ, బీఎస్పీ జిల్లా ఇంఛార్జి జి.అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మండుతున్న ఎండలు..రోడ్డుపైకి రావాలంటే భయపడుతున్న ప్రజలు

విశాలాంధ్ర బ్యూరో-కర్నూలు: వేసవికాలం కావడంతో ఎండలు మండుతున్నాయి. దీంతో ప్రజలు రోడ్డుపైకి రావాలంటేనే భయాందోళనకు గురైతున్నారు. ఉదయం 10 గంటల నుండే వడగాలులు వీస్తుండటంతో వృద్ధులు, పిల్లలు ఇబ్బందులకు గురైతున్నారు. ఉగాది పర్వదినం రాకముందే ఎండలు ఇంత తీవ్రంగా ఉండటంతో రాబోయో రోజుల్లో ఎండలు ఎంతతీవ్రంగా ఉంటాయోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.మధ్యాహ్నం 1 గంట అయితే రోడ్లు అన్ని నిర్మాణుష్యంగా మారుతున్నాయి. ఎండ వేడిమిని తట్టుకోలేక ప్రజలు పుచ్చకాయలు, మజ్జిగ, లస్సి, శీతలపానియాలు, ఐస్‌క్రీంలను ఆశ్రయిస్తున్నారు. మధ్యాహ్నం 1గంట నుండి ఎండలు నిప్పుల కొలిమి వలే మారిపోతుంది. వడగాలులకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈఏడాది తీవ్రవర్షాభావ పరిస్థితులు ఏర్పడటం వలన చెట్లు పచ్చదనం లేకపోవడం వలన తీవ్ర వడగాలులు వీస్తున్నాయి. పిల్లలు, వృద్ధులతో పాటు యువకులు కూడా ఈ ఎండ వేడికి తట్టుకోలేక పోతున్నారు. ఏప్రిల్ 4 తేదీకే పగటి ఉష్ణోగ్రత 43 డిగ్రీలుదాటుతుంది. మేనెలలో ఈఏడాది 48 డిగ్రీలు దాటుతుందేమోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు., ఇది ఇలా ఉంటే ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం మాత్రం విద్యార్థులకు స్థడీ అవర్స్ అంటూ స్కూల్‌లకు విద్యార్థులను రమ్మని చెప్పడంతో తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఎండతీవ్రత వలన ఇబ్బందులు పడుతుంటే మరలా పాఠశాలలకు స్టడీఅవర్స్ పేరుతో రమ్మనిచెప్పడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఎండ వేడిమికి తట్టుకోలేక ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ప్రభుత్వం చలివేంద్రలు, మజ్జిగ కేంద్రాలు ఏర్పాటుచేసి ఆదుకోవాలని ప్రజలు కోరుతున్నారు.బస్‌స్టాప్‌ల వద్ద మండల,డివిజన్ కేంద్రాల వద్ద చలువ పందిర్లు వేయించాల్సిన అవసరం ఉంది.

సచివాలయంలో పెన్షన్లు.. ఇక్కట్లలో వృద్ధులు

విశాలాంధ్ర-తుగ్గలి: రాష్ట్రంలో వాలం టీర్ల ద్వారా పెన్షన్ల పంపిణీని ఎన్నికల ఈసీ నిలిపివేయడం జరి గింది. దీంతో మండల పరిధిలోని ప్రతి సచివాలయం దగ్గర వృద్ధు లు, వికలాంగులు తీవ్రఇక్కట్లు పడుతున్నట్లు పెన్షన్‌దారులు వాపోయారు. అసలే ఎండా కాలం కావడంతో తమ ఇంటి దగ్గర నుంచి సచివాలయా నికి వచ్చేలోపు ఎండతీవ్రతకు తట్టుకోలేక పెన్షన్ వదులుకో లేక నానా ఇబ్బందులు పడి సచివాలయం చేరుకుంటే పెన్షన్ కోసం వచ్చిన వృద్ధులకి వికలాంగులకు కూర్చోవడా నికి కుర్చీలు గాని తాగడానికి నీరుగాని పెట్టక పోవడం చాలా విచారకరమన్నారు. రాష్ట్రప్రభుత్వం పెన్షన్లను రెండు విధాలుగా విభజించడం జరిగింది. అందులో ఒకటి సచివాలయం లో పెన్షన్లు పంపిణీ చేయడం రెండవది వికలాంగులకుమంచానికి పరిమితమైన వారికి ఇంటికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేయడం అయితే మండల పరిధిలోని సచివాలయంలో వికలాంగులకు సైతం సచివాలయానికి రావాలని సచివాలయ సిబ్బంది హుకుం జారీ చేశారని పెన్షన్ దారులు తెలిపారు. దీంతో కొంతమంది ఆగ్రహించిన పెన్షన్ దారులు ఇది ఇలాగే కొనసాగితే సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి తగిన బుద్ధి చెబుతామని పెన్షన్ దారులు తెలిపారు.

సంపాదనలో కొంతభాగం సామాజిక సేవకు..

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : ప్రతి ఒక్కరూ తమ సంపాదనలో కొంత భాగాన్ని సామాజిక సేవా కార్యక్రమాలకు వినియోగించాలని సీనియర్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డా.శేఖర్‌శర్మ అన్నారు. గురువారం నగరంలోని గాయత్రి ఎస్టేట్ గురుదత్త పాలి క్లినిక్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని పేద ముస్లిం మహిళలకు రంజాన్ తోఫా కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శంకర శర్మ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులు ఎంతో దీక్షతో ఉపవాస దీక్షలు చేపడతారని ఆయన వివరించారు. పవిత్ర రంజాన్ సంద ర్భంగా పేద ముస్లిం కుటుంబాలు కూడా సంతోషంగా పండుగ జరుపుకోవాలన్న ఉద్దేశంతో పేద ముస్లిం మహిళలకు తన వంతు బాధ్యతగా రంజాన్ తోఫా కిట్లను పంపిణీ చేసినట్లు వివరించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ ఒక వయసు దాటిన తర్వాత సామాజిక సేవ భావాలను పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. సొంత లాభం కొంత మానుకొని పొరుగు వారికి సేవ చేయాలన్న సూక్తిని ప్రతిఒక్కరూ పాటించాలని ఆయన కోరుతూ తనవంతు బాధ్యతగా సేవా కార్య క్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ప్రస్తుతం వేసవి మండు టెండలు అధికంగా ఉండటం వల్ల వేసవి మండుటెండల కు గురి కాకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరూ నీటిని అధికంగా తీసుకోవాలని లేదంటే నీటి శాతం తగ్గిపోవడం వల్ల మూత్రపిండాలు దెబ్బతినే ప్రమాదం ఉందని వివరించారు. కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఐక్యవేదిక నగర అధ్యక్షురాలు సుమలత పాల్గొన్నారు.

విజిలెన్స్ అధికారులు నాప లారీల పట్టివేత

విశాలాంధ్ర-జిల్లాపరిషత్తు: గురువారం తెల్లవారు జామున విజిలెన్స్ బృందం నాగులోటి కేరళకు అక్రమంగా నాగులోటి నాప రాయిని అక్రమంగా తరలిస్తున్న లారీనిసీల్ చేసి డోన్ చెక్పోస్ట్ దగ్గర ఉంచామని అదేవిధంగా మార్కాపురం నుంచి హైదరాబాదుకు చివరి గ్రానైట్ స్లాబ్ ని రవాణా చేస్తున్న లారీని మన టోల్ ప్లాజా దగ్గర పట్టుకుని తాలూకా పోలీస్ స్టేషన్ వద్ద ఉంచామని జిల్లా మైనింగ్ డిప్యూటీ డైరెక్టర్ రాజశేఖర్ అన్నారు ఈ తనిఖీలో రాయల్టీ ఇన్స్పెక్టర్ మురహరి విజిలెన్స్ రాయల్టీ అధికారి నవీన్ సిబ్బంది పాల్గొన్నారు.

నాసా సెటిల్మెంట్ పోటిలలో నారాయణ విద్యార్థి ప్రతిభ

విశాలాంధ్ర-కర్నూలు సిటీ : నేషనల్ ఏరోనాటికల్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ (నాసా) 2024 సంవత్సరానికి సంబంధించి జాతీయ స్థాయిలో నిర్వహించిన ఎన్ఎస్ఎస్‌కె సెటిల్ మెంట్ పోటీల్లో కర్నూలు ఏలుకురు బంగ్లా నారాయణ పాఠశాల విద్యార్థిని ఎం. వరున్య ద్వితీయ స్థానం కైవసం చేసుకుందని స్కూల్స్ ఏజీఎం రమేష్‌కుమార్ తెలిపారు. గురువారం ప్రతిభ కనబరిచిన విద్యార్థికి పాఠశాలలో అభినందన సభ ఏర్పాటు చేశారు. అమెరికా అంతరిక్ష పరిశోధనా కేంద్రం పరిశోధనను అనుసరిస్తూ అంతరిక్షం లోపల పనిచేసే సామర్థ్యాన్ని మెరుగుపరిచే ఆవిష్కరణను ఏ విధంగా పెంపొందించాలి అనే అంశంపై పోటీలు నిర్వహించగా మానవాళి భవిష్యత్ కార్యాచరణ విద్యార్థి ఆలోచనలను పోటిలలో పొందుపరిచి బహుమతి సాధించిందని ఏజీఎం చెప్పారు. విద్యార్థులలో విద్యతో పాటు సృజనాత్మకతను గుర్తించి వారి ఆలోచనలు మరింత మెరుగుపరిచేలా తీర్చి దిద్దడమే నారాయణ విద్య సంస్థల లక్ష్యమ న్నారు. అనంతరం యాజమాన్యం విద్యార్థి తల్లిదండ్రులు గంగాధర్, భాగ్యలక్ష్మి, గురువులు ఏజీఎం అభినందించారు. కార్యక్రమంలో ఆర్ఐ అన్వర్ భాష, కో-ఆర్డినేటర్ శ్రీహరి, డీన్ సతీష్, ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు.

టీడీపీని వీడి వైసీపీలోకిరజకుల నాయకులు

విశాలాంధ్ర-జిల్లా పరిషత్తు : నగరంలోని 51వ వార్డు కొత్తపేటలోని రజకనాయకులు వైసీపీ పథకాలు,అభివృద్ధిని చూసి ఆకర్షితులమయ్యామని పేర్కొన్నారు. అందులో భాగంగానే చంద్రశేఖర్ కృష్ణకాంత్ అధ్యక్షతన గురువారం వైసీపీ కార్యాలయం వెళ్లి ఆపార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఏఎండి ఇంతియాజ్ సమక్షంలో వైసీపీ కండువాలు కప్పుకొని పార్టీలో చేరడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని వర్గాల అభివృద్ధి సాధించడం జరిగిందంటే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలతోనేనన్నారు.

వైభవంగా మారమ్మ దేవత విగ్రహ ప్రతిష్ట

విశాలాంధ్ర-తుగ్గలి: మండల పరిధిలోని రోల్లపాడు తాండలో మారెమ్మ దేవత విగ్రహ ప్రతిష్ట అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా బొడ్రాయి ప్రతిష్ట నాగులకట్ట ప్రతిష్ట చివరిగా విగ్రహ ప్రతిష్ట చేశారు. మారెమ్మ దేవత విగ్రహ ప్రతిష్టకు ఎమ్మెల్యే శ్రీదేవి, మండల వైసీపీ నాయకులు, చుట్టుపక్కల గ్రామాల నుండి ప్రజలు తరలివచ్చారు. ఇందుకు అయిన ఖర్చు మొత్తం రూ.21 లక్షలు అనిమిరెడ్డి కుమారుడు కడమకుంట్ల వైసీపీ నాయకుడు అమర్నాథ్‌రెడ్డి ఒక్కడే పెట్టుకోవడం విశేషం.ఇక్కడికి వచ్చిన భక్తులకు ప్రజలకు అమర్నాథ్‌రెడ్డి భోజనవసతులు కల్పించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ మా గిరిజన తండాలో గిరిజనుల కోరిక మేరకు 2019 లో అమర్నాథ్ రెడ్డి ఆలయాన్ని నిర్మించి విగ్రహ ప్రతిష్ట కావిస్తానని మాట ఇవ్వడం ఆ మాటను నిలబెట్టుకోవడం సంతోషదాయకరమన్నారు.

సమిష్టి కృషితో నిలిపే లక్ష్యంగా పని చేద్దాం

విశాలాంధ్ర-కోసిగి : సమిష్టి కృషితో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని, మండల పరిధిలోని జంపాపురంలో ఇంటింటికి తెలుగుదేశం ప్రచార కార్యక్రమం గురువారం చేపట్టారు.ఆపార్టీ యువ నాయకులు ఎన్.రామకృష్ణరెడ్డి ,కోసిగి మాజీ సర్పంచ్ ముత్తు రెడ్డి , మాజీ డిసిసి నీటి సంఘ ప్రెసిడెంట్ పల్లెపాడు రామిరెడ్డి ,మండల కన్వీనర్ జ్ఞానేష్ , మాజీ జడ్పీటీసీ తోవి రామకృష్ణల ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. ప్రతి ఇంటికి తిరుగుతూ బాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ హామీల కరపత్రాలను అందజేశారు. బడుగు బలహీన వర్గాల పార్టీ టీడీపీయేని రాబోయే రోజుల్లో ప్రతిఒక్కరూ పార్టీకి అండగా ఉండి ఆశీర్వదించాలన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలు టీడీపీ అధికారంలో వచ్చిన వెంటనే సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మన భవిష్యత్తుకు గ్యారెంటీ బాబు గారేన్నారు.బీసీ డిక్లరేషన్ గురించి ఆడపడుచులు, అన్నదమ్ములు, అవ్వతాతలకు చెబుతూ ప్రచారం చేయడం చేశారు. మీ అమూల్యమైన రెండు ఓట్లను ఒక ఓటు ఎమ్మెల్యే అభ్యర్థి అయిన రాఘవేంద్ర రెడ్డికి, మరో ఓటు ఎంపీ అభ్యర్థి అయిన పంచలింగాల. నాగరాజుకు సైకిల్ గుర్తుపై వేసి టీడీపీ ప్రభుత్వాన్ని గెలిపించాలన్నారు. ఈకార్యక్రమంలో గ్రామనాయకుల మాజీ ఎంపీటీసీ చిదానంద, మాజీ సర్పంచ్ బసప్ప,బసవరాజు, చాగి ఈరన్న, రావలి చంద్రయ్య, చిరుతపల్లి హనుమప్ప, సాతనూరు నాగేంద్ర, ఐరన్గల్ నర్సన్న ,సొట్టయ్య,పోతుల వీరారెడ్డి, సాతనూర్ కోసిగియ్య, సొట్టయ్య, అరివిలి వీరేష్,పోతుల వీరారెడ్డి మరియు టీడీపీ,జనసేన,బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బోరు సరే.. మరీ బోరు పరికరం ఏదీ..!

విశాలాంధ్ర-హెూళగుంద : మండలంలోని నాగరకని విలో ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులు ఆంజనేయ గుడి వద్ద, స్మశానంలో, ఊరిలో మూడు బోర్లు వేసి నాలుగు సంవత్సరాలు గడుపుతున్నప్పటికీ బోరు పరికరం బిగించడం మరిచిపోయారని ప్రజలు ఆదివారం ఆరోపించారు గ్రామంలో నీటి సమస్య తీవ్రంగా ఉన్నదని అందువల్ల మంచినీటి బోరుకు విద్యుత్ మోటార్ ను బిగించి నీటిని పట్టుకుంటున్నామని అన్నారు స్మశానంలో బోర్వేశారని శవాలను పూడ్చివేసి సంప్రదాయబద్ధంగా కాళ్లు చేతులు కడగాలన్న మంచినీరు కరువయ్యాయని ప్రజలు వాపోయారు శవాలను పూడ్చిన తర్వాత వేదవతి నదికి వెళ్లి స్నానాలు చేస్తున్నామని మంచినీటి బోరుకు పరికరాన్ని బిగిస్తే ఎలాంటి ఇబ్బంది ఉండదని బోరుకు పరికరం బిగించకపోవడంతో తాము వేదవతి నదికి వెళ్లి స్నానాలు చేసి పూజలు చేస్తున్నామని అన్నారు వయోవృద్ధులు, మహిళలు పిల్లలు ఇంటి వద్దనే సంప్రదాయబద్ధంగా స్నానాలు చేస్తారని అన్నారు బోరు పరికరాలను బిగించాలంటూ అధికారులకు ఎన్నోసార్లు మొరపెట్టుకున్న తామమొర ఆలంకించలేదని ప్రజలు పేర్కొన్నారు కొళాయి నీరు చిన్నగ వస్తున్నాయని మంచినీరు పట్టుకోవడమే ఒక పనిగ మారిందని మహిళలు రైతులు స్పష్టం చేశారు దూర ప్రాంతాల నుండి బోరు నీరు సరఫరా అవుతున్నాయని అవి కూడా అరకొరగా వస్తున్నాయని ప్రజలు వా పోయారు మండల అధికారులు చర్యలు తీసుకొని వేసవి ఎండలో మంచినీరు అందించడానికి బోరు పరికరాన్ని బిగిస్తే ఎంతో అనుకూలమవుతుంద నీ ప్రజలు కోరారు.

దేవరగట్టుకు మట్టిరోడ్డే దిక్కు

విశాలాంధ్ర-హెూళగుగుంద : రాష్ట్రంలో ఎంతో ప్రసిద్ధి చెందిన దేవరగట్టు మాల మల్లేశ్వర స్వామి బన్నీ ఉత్సవం ఇక్కడ అక్టోబర్ నెలలో జరుగుతుంది బన్నీ ఉత్సవంలో భక్తులు కర్రల సమరాన్ని భక్తితో ప్రదర్శిస్తారు. ఉత్సవంలో లక్షలాదిమంది భక్తులు పాల్గొంటారు. భక్తులు ఆలూరు అరికెర మీదుగ వాహనాలు కాలినడకన దేవరగట్టుకు చేరుకుంటారు. హెూలగుంద నుండి సులు వాయి ,ఇరుపాపురం మీదుగా దేవరగట్టుకు భక్తులు దర్శన కోసంవెళతారు. ఆలూరు క్రాస్ రోడ్డు నుండి దేవరగట్టు వరకు ఉన్న రోడ్డు పంచాయతీ శాఖ పరిధిలో ఉండగ దానిని ఆర్ అండ్ బి శాఖ పరిధిలోకి తీసుకువచ్చినప్పటికీ అధికారులు కొత్త రోడ్డువేయలేకపోయారని ప్రజలు ఆరోపించారు. దేవరగట్టుకు మట్టిరోడ్డు దిక్కు అయిందని వాహనాల రాకపోకల వల్ల దుమ్ము ముక్కులో దూరి అనారోగ్య పాలవుతున్నామని భక్తులు వాపోయారు. దేవరగట్టు బన్నీ ఉత్సవంలో అధికారులు రోడ్డు ఇరువైపులా చెట్లను తొలగించి మట్టిని వేసి చేయు దులుపుకుంటారే తప్ప కొత్త రోడ్డు వేయడంలో శ్రద్ధ వహించడం లేదని ప్రజలువాపోతున్నారు. రోడ్డు గుంతల మయంగా రాళ్లుతేలి రాకపోకలకు ఇబ్బందిగా ఉన్నదని ప్రతి ఆదివారం, అమావాస్య,మహాశివరాత్రి, ఉగాది, శ్రావణ మాసం కార్తీక మాసంలో భక్తులు అధిక సంఖ్యలో అధ్వానం రోడ్లో ప్రయాణించి స్వామివారిని దర్శించుకుంటున్నారు. కొత్త రోడ్డు వేయాల్సిన అధికారులు పత్తా లేకుండా పోయారని ప్రజలు విమర్శించారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖ ఉన్నతాధికారులు చర్యలు తీసుకుని గట్టుకు కొత్త రోడ్డు వేయాలని భక్తులు ప్రజలు విజ్ఞప్తి చేశారు అలాగే కొత్తపేట నుండి దేవరగట్టు వరకు ఉన్న అధ్వాన్నం రోడ్డును తొలగించి సీసీ రోడ్డు వేస్తే రాకపోకలకు ఎంతో అనుకూలమవుతుందని ప్రజలు విజ్ఞప్తి చేశారు.

అసెంబ్లీ సీటు మైనార్టీలకు కేటాయించాలి-కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండి నూర్

విశాలాంధ్ర -ఆదోని రూరల్ : ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ఆదోని కాంగ్రెస్ ఎమ్మెల్యే టికెట్ ముస్లిం మైనార్టీలకు కేటాయిస్తే అత్యధిక మెజార్టీతో గెలిచి చూపిస్తామని కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండి నూర్ ధీమా వ్యక్తం చేశారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత అనేక సంవత్సరాలుగా పార్టీ నిర్ణయాలకు సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటూ పార్టీ పురోభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన నాయకులను కాదని ఇతర పార్టీల నుండి వలస వచ్చిన నాయకులకు ఎన్నికలలో పోటీ చేయడానికి అవకాశం కల్పించడం సరికాదన్నారు. కర్నూలు పార్లమెంట్ స్థానంతో పాటు కోడుమూరు అసెంబ్లీ స్థానానికి పోటీ చేయడానికి ఇతర పార్టీల నుండి వలస వచ్చిన నాయకులకు అవకాశం కల్పించారని ఎంతవరకు సమంజసమని సూటిగా ప్రశ్నించారు. సిడబ్ల్యుసి ఏపీ ఇన్చార్జ్ రఘువీరారెడ్డి, పిసిసి చీఫ్ వైయస్ షర్మిల రెడ్డి పార్టీ టికెట్లను డబ్బులకు అమ్ముకుంటున్నారన్న విమర్శలు ప్రజల్లో పెద్ద ఎత్తున వ్యక్తం అవుతున్నాయని ఆరోపణలు చేశారు. ఇతర పార్టీల నుంచి వలసలు వచ్చిన వారికి టికెట్ కేటాయిస్తే పూర్తి స్థాయిలో వ్యతిరేకిస్తామని అభిప్రాయాన్ని తెలియజేశారు. పూర్తి స్థాయిలో కుదేలైన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడిప్పుడే పూర్వ వైభవం వచ్చేందుకు పురుడు పోసుకునే సందర్భంలో సీట్ల పంపకాల్లో పక్కదో పట్టించడం సరైన ధోరణి కాదన్నారు. అందరి ఐకమత్యంతో పార్టీ బలోపేతం కోసం పాటుపడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.

మేమేసిందే తీసుకోవాలి ఎవరికి చెప్పినా అభ్యంతరం లేదని డీలర్ హుకుం

విశాలాంధ్ర- తుగ్గలి: రాష్ట్ర ప్రభుత్వం రేషన్ బియ్యాన్ని ఇంటింటికి వెళ్లి లబ్ధిదారునికి అందించాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ కొంతమంది డీలర్లు ఇంటిలోనే లబ్ధిదారులకు తక్కువ వేస్తూ మోసానికి పాల్పడుతున్నట్లు సమాచారం.అయితే మండల కేంద్రమైన తుగ్గలి లో ఒక డీలర్ వద్దకు లబ్ధిదారుడు వెళ్ళగా తన వద్ద ఉన్న రెండు కార్డులకు గాను 20 కేజీల బియ్యం వేయవలసింది 14 కేజీల బియ్యం వేయడం పట్ల లబ్ధిదారుడు ఆవేదన వ్యక్తం చెందుతూ ఈ విషయమై డీలర్ ని లబ్ధిదారులకు 5 కేజీలు చొప్పున కార్డు లో ఎంతమంది ఉంటే అన్ని ఐదు కేజీలు వేయాలని అడగగా తాను వేసేది ఇంతేనని ఎవరు చెప్పుకున్నా అభ్యంతరం లేదని ధీమాగా సమాధానం చెప్పడంతో తాను వాట్సాప్ గ్రూపులలో వీడియో తో పాటు తన ఆవేదనను టైప్ చేసి పెట్టాడు. అందులో తనకు రెండు కార్డులు ఉన్నట్లు ఒక్కొక్క కార్డులో ఇద్దరూ ఉన్నట్లు కార్డు కు 10 కేజీలు చొప్పున రెండు కార్డులకు 20 కేజీలు వేయవలసి ఉండగా 14 కేజీలు వేయడం పట్ల డీలర్ వేసిన బియ్యాన్ని నేరుగా తాసిల్దార్ కార్యాలయానికి తీసుకొని పోయి తాసిల్దార్ తో తన గోడును వెల్లుబుచ్చినట్లు సమాచారం. గత మూడు నెలల నుంచి నాకు ఇలాగే జరుగుతుందని ఒక నెల రెండు నెలలు అడిగిన డీలర్ ఇదే సమాధానం చెప్తున్నాడని ఆవేదనతో మీ వద్దకు వచ్చి చెప్పుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని తాసిల్దార్ తో విన్నవించుకున్నట్లు సమాచారం. ఈ విషయమై డీలర్ పై తగు చర్యలు తీసుకోవాలని లేదంటే ఆర్డీవో గారికి అవసరమైతే కలెక్టర్ కు ఆధారాలతో సహా పిర్యాదు ఇవ్వవలసి వస్తుందని తెలిపారు.

ఇంటింటికి పార్టీ కార్యక్రమాలు చేపట్టిన విష్ణు వర్గీయులు

విశాలాంధ్ర- సి.బెళగల్ : తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టే కార్యక్రమాలను గురువారం తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంటింటికి తిరిగి ప్రజలకు తెలియజేశారు. మండల కేంద్రమైన సి.బెళగల్‌లో గురువారం డి.విష్ణువర్ధన్‌రెడ్డి వర్గీయులు ఇంటింటికి తిరిగి టీడీపీ కార్యక్రమాలను ప్రజలకు తెలియజేశారు. సి.బెళగల్ లో బస్టాండ్ మొదలుకొని గ్రామంలోని అన్ని ప్రధాన వీధులలో టీడీపీ నాయకులు కార్యకర్తలతో కలిసి తెలుగుదేశం పార్టీ చేపట్టె సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. వైయస్సార్ పార్టీ చేపట్టిన సంక్షేమ పథకాలను ఒక్కటి కూడా సరిగా అమలు చేయకుండా టిడిపి పై అనవసరంగా రాద్ధాంతం చేస్తూ జగన్మోహన్ రెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులపై తన అక్కసును వెళ్లగకుతున్నారని వారు విమర్శించారు. ఎంపీటీసీ తెలుగుదేశం పార్టీ నాయకులు వీరన్న గౌడ్, భీమన్న, ధనుంజయ, భాష, తదితరులు కలిసి త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి పార్టీ అభ్యర్థి బొగ్గుల దస్తగిరిని అలాగే కర్నూలు పార్లమెంటు టిడిపి పార్టీ అభ్యర్థి నాగరాజును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నాయకులు ప్రజలను కోరారు. వైయస్సార్ పార్టీ నాయకులు తెలుగుదేశం పై అనవసర రాద్ధాంతం చేస్తూ కాలం వెళ్లదీశారే తప్ప ప్రజలకు ఏమి వరగబెట్టింది లేదని వారు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మండలటిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైసీపీకి ఓటువేయాలి

విశాలాంధ్ర-వెల్దుర్తి : రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ప్రజలు ఫ్యాన్ గుర్తుకు ఓటేసి రెండోసారి వైయస్. జగన్మోహన్రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సినబాధ్యత ఉందని ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీదేవి అన్నారు. గురువారం వెల్దుర్తిలో ఇంటింటికి తిరుగుతూ వైసీపీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే శ్రీదేవి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికలలో ఎమ్మెల్యేకు ఒక ఓటు, ఎంపికి ఒక ఓటు ఫ్యాన్ గుర్తుపై వేసి, వైసీపీని గెలిపించాలని ఎమ్మెల్యే ప్రజలను కోరారు. దళితులు, బీసిలు హేళనగా మాట్లాడుతున్న చంద్రబాబుకు తగిన బుద్ధిచెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ యువనాయకులు కె. రామ్మోహన్ రెడ్డి, మండల కన్వీనర్ రవి రెడ్డి, జడ్పిటిసి సుంకన్న, అల్లు గుండు శ్రీరామ్ రెడ్డి, పట్టణ కన్వీనర్ వెంకట్ నాయుడు, పట్టణ వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్ర భక్తులకు అల్పాహారం పంపిణీ

విశాలాంధ్ర- జిల్లా పరిషత్తు : నగర శివారులోని పుల్లయ్య ఇంజనీరింగ్ కాలేజీ దగ్గర ఉగాది పండుగ సందర్భంగా గురువారం జంగం మహేశ్వర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శ్రీశైలం పాదయాత్ర భక్తులకు అల్పాహారం అందించే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కర్నూలు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఏఎండి ఇంతియాజ్ ప్రజలను కలవడానికి వెళ్లి శిబిరం వద్దకు చేరుకొని భక్తులను పలకరించి వారి ప్రయాణ వివరాలను యోగ సంక్షేమలు అడిగితెలుసుకున్నారు. ఈసందర్భంగా భక్తులకు శిబిరంలో అల్పాహారాలు అందించే సేవ చేస్తున్న జంగం మహేశ్వర సంక్షేమ సంఘం సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. వీరి వెంట నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బడుగులకే అత్యధిక సీట్లు

విశాలాంధ్ర-ఆదోని రూరల్ : రాష్ట్రంలో జరగనున్న అసెంబ్లీ లోక్సభ స్థానాల అభ్యర్థులుగా బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ బడుగు బలహీన వర్గాలకు 60 నుంచి 70 శాతం సీట్లు కేటాయించడం జరిగిందని పిసి ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దస్తగిరి నాయుడు హర్ష వ్యక్తం చేశారు. గురువారం బీసీ ఫెడరేషన్ కార్యాలయంలో తాలూకా కార్యదర్శి రమేష్ ఆచారి ఆధ్వర్యంలో డివిజన్ వైస్ ప్రెసిడెంట్ మన్వి దేవేంద్రప్ప అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. 2024 ఎలక్షన్లలో పార్టీల కతీతంగా బడుగు బలహీన వర్గాల అభ్యర్థుల వారిని గెలిపించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సమావేశంలో చిన్న బసప్ప, షేక్షా వలి,శేషన్న, రంగస్వామి,రాజేశ్వరరావు, సోమ శేఖర్, వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ కేసులు లోక్‌అదాలత్‌లో..

విశాలాంధ్ర-పత్తికొండ: వివిధ కేసులకు సంబంధించి రోజుల తరబడి పెండింగ్‌లోని కేసులు జాతీయ లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవచ్చని జూనియర్ సివిల్ కోర్టు జడ్జి వి.దివ్య తెలిపారు. గురువారం జూనియర్ సివిల్ కోర్టు హాల్‌లో న్యాయవాదులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ వివిధ కేసులలో పరిష్కరించేందుకు అవకాశమున్న కేసులు కూడా పెండింగ్‌లో ఉన్నాయని, దీనివలన బాధితులకు న్యాయం జరగక పోగా, సమయం వృధా అవుతుందన్నారు. దాదాపు 3 వేలకు పైగా కేసులు పెండింగ్ లో ఉన్నాయని వివరించారు. మే 11న జరిగే జాతీయ లోక్ అదాలత్‌లో కేసులను పరిష్కరించుకోవచ్చన్నారు.

విజయ్ దేవరకొండ సందడి చేసిన ఫ్యామిలీ స్టార్ ఉగాది ఉమ్మడి కుటుంబం

విశాలాంధ్ర-కర్నూలు : వైవిధ్యమైన కార్యక్రమాలతో తెలుగు ప్రేక్షకులను అలరిస్తున్న ప్రముఖ ఛానల్ జీ తెలుగు. ప్రతిరోజూ ఆసక్తికరమైన సీరియల్స్, వారాంతాల్లో సరికొత్త సినిమాలతో పాటు పండుగలకు ప్రత్యేక కార్యక్రమాలతో ప్రేక్షకులకు అంతులేని వినోదం పంచుతున్న జీ తెలుగు ఈ ఉగాదికి మరో అదిరిపోయే కార్యక్రమంతో వచ్చేస్తోంది. టాలీవుడ్ స్టార్ విజయ్ దేవరకొండ ముఖ్యఅతిథిగా తెలుగు నూతన సంవత్సరాది ఉగాది పండగ ఉత్సవం ఫ్యామిలీ స్టార్తో ఉగాది ఉమ్మడి కుటుంబం, ఏప్రిల్ 07 ఆదివారం సాయంత్రం 6 గంటలకు, మీ జీ తెలుగులో! నూతన సంవత్సరాది ఉగాది పండగని జీ తెలుగు నటీనటులందరూ ఘనంగా జరుపుకున్న ఈ ప్రత్యేక కార్యక్రమంలో హీరో విజయ్ దేవరకొండ ముఖ్య అతిథిగా హాజరై సందడి చేశారు. జీ తెలుగు తారలతో కలిసి విజయ్ చేసిన డ్యాన్స్ అందరినీ ఆకట్టుకుంది. ఇక డ్రామా జూనియర్స్ పిల్లలు విజయ్ దేవరకొండ కోసం ప్రత్యేకంగా చేసిన స్కిట్ ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేస్తుంది. సరదాలతో సంబరంగా సాగే ఈ కార్యక్రమంలో విజయ్ దేవరకొండ నటించి తాజా చిత్రం ఫ్యామిలీ స్టార్ ట్రైలర్‌ను ప్రదర్శించారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, శుక్రవారం 05, ఏప్రిల్ 2024

పింఛన్ విషయంలో రాజకీయం సిగ్గుచేటు-మాజీ మంత్రి భూమా అఖిలప్రియ

విశాలాంధ్ర-చాగలమర్రి: పింఛన్ విషయంలో లబ్ధి పొందేందుకు వైసీపీ రాజకీయం చేయడం సిగ్గుచేటని మాజీ మంత్రి ఆళ్లగడ్డ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి భూమా అఖిలప్రియ అన్నారు. గురువారం స్థానిక అష్రఫ్ నగర్, శ్రీనివాస నగర్ కాలనీలలో మాజీ మంత్రి భూమా అఖిలప్రియ బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎంఎస్ అన్సర్‌భాష ఆధ్వర్యంలో టిడిపి నాయకులు కార్యకర్తలు, భూమా అభిమానులు గజమాలతో పెద్ద ఎత్తున మాజీ మంత్రి కి ఘన స్వాగతం పలికారు. మాజీ మంత్రి ఆయా కాలనీలో ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. అనంతరం మాజీ మంత్రి మాట్లాడుతూ వైసిపి చేసే కుట్రలను ఎన్నికల కమిషన్ భగ్నం చేసిందన్నారు. రాబోవు ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. నియోజకవర్గ అభివృద్ధి చెందాలంటే ఖచ్చితంగా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కొలిమి హుస్సేన్ వల్లి ,కొలిమి మాబు షరీఫ్, ఎన్ ఎండి రఫీద్దీన్, ఆలంసా గారి మౌలాలి, ముల్లా అజీమ్, గఫార్ ,హనీఫ్, నూర్ భాషా,ఖలీల్ జట్టి నాగరాజు ,కే ఆర్ కె రవి, షాబా, అమీర్, గుత్తి నరసింహులు, బాలుడు, టైలర్ ఖాదర్, జింక మదార్ వలి ,ముల్లా అజీమ్ ,రియాజ్ ,కరిముల్లా, జోసెఫ్ ,రాజేష్, సల్లా నాగరాజు, ఖాజా రసూల్, రఫీ ,నాగూర్, రజాక్ ,వెంకటయ్య, మా భాష తదితరులు పాల్గొన్నారు.

పల్లె నవాబును కలిసిన బీసీ

విశాలాంధ్ర-బనగానపల్లె: స్థానిక దొరకోటలో బనగానపల్లె సంస్థానం నవాబు వంశీయుడు మీర్ ఫజల్ అలీఖాన్‌నుమర్యాద పూర్వకంగా టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీసీ జనార్ధన్‌రెడ్డి కలిసి భేటీ అయ్యారు. ఈ కార్యక్రమంలో పట్టణ మైనారిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీ నాయకున్ని పరామర్శించిన మాజీ సర్పంచు

విశాలాంధ్ర-బనగానపల్లె: మండల పరిధిలోని యాగంటి పల్లెకు చెందిన టీడీపీ నాయకుడు ఉపసర్పంచు మౌలిశ్వర్‌రెడ్డి మూడు రోజుల క్రితం కిందపడి కాలికి గాయం కావడంతో హాస్పటల్‌లో చికిత్స తీసుకొని ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న పల్లె మాజీ సర్పంచ్ బి సి రాజారెడ్డి వారి ఇంటికి చేరుకొని మౌలిశ్వర్ రెడ్డి ని పరామర్శించి వారి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు.

ఎన్నికను సజావుగా జరపడానికి ప్రతి ఒక్కరి సహకారం అవసరం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : రానున్న ఎన్నికను సజావుగా జరపడానికి ప్రతి ఒక్కరి సహకారం ఎంతో అవసరమని జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు అన్నారు. గురువారం ఆళ్లగడ్డ నియోజకవర్గం ఎన్నికల టీం పనితీరును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆళ్లగడ్డ రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎన్నికల నామినేషన్లు, స్క్రూటీని, విత్ డ్రాయల్, ఈవీఎంల పనితీరు, ఎన్నికల సిబ్బందికి శిక్షణ, ఎన్నికల వ్యయం, ఎఫ్‌ఎస్టి టీం, ఈఎంసి టీమ్ల పనితీరును ప్రత్యక్షంగా పరిశీలించారు. క్షేత్రస్థాయిలో ఎఫ్ఎస్టి ఎలా పనిచేస్తుందో పరిశీలించారు. అనంతరం పోలీసు అధికారులతో చర్చించి ఎన్నికల వ్యయంపై కఠిన చర్యలు ఎలా తీసుకోవాలన్న అంశంపై సూచనలు చేశారు. సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నగదును స్వాధీనం చేసుకునే సమయంలో పాటించవలసిన నియమ నిబంధనలను వివరించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి సంబంధిత అధికారులకు అనేక సూచనలు అందించారు. సామాన్య ప్రజలు ఈ ఎన్నికల్లో భారీగా ఓటుహక్కును వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. ఎన్నిక సజావుగా నిర్వహించడానికి పోలీసులు ప్రజల సహకారం.. రాజకీయ పార్టీల సహకారం తీసుకోవాలన్నారు. త్వరలోనే రాజకీయ పార్టీల వారితో సమావేశం ఏర్పాటు చేసి ఎన్నికల నియమావళిని వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ నియోజకవర్గ సహాయ ఎన్నిక అధికారి షేక్ నజీర్ అహ్మద్, డి.ఎస్.పి షేక్ షర్ఫుద్దిన్, సిఐలు హనుమంతు నాయక్, రమేష్ బాబు, అన్ని మండలాల తాహసిల్దారులు, ఎన్నికల డిప్యూటీ తాసిల్దార్ చంద్రశేఖరయ్య, డిప్యూటీ తాహసిల్దారులు రాజీవ్ రెడ్డి, రవీంద్ర ప్రసాద్, ట్రైని డిఎస్పి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు తాటాకు చప్పుళ్లకు భయపడం

విశాలాంధ్ర - పెద్దకడబూరు : టీడీపీ అధినేత చంద్రబాబు తాటాకు చప్పుళ్లకు భయపడే వారెవరూ ఇక్కడ లేరని, వైసీపీ ఎమ్మెల్యేలుగా రాంపురం రెడ్డి సోదరులు ముగ్గురు గెలుస్తామని కాసుకో చంద్రబాబు అంటూ మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి చంద్రబాబుకు సవాల్ విసిరారు. గురువారం పెద్దకడబూరు మండలంలోని తారాపురం శ్రీ గిడ్డాంజనేయస్వామి సాక్షిగా ఎన్నికల ప్రచారానికి శంఖారావం ఊదారు. ముందుగా ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి శ్రీ గిడ్డాంజనేయస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. స్వామివారి పాదుకలను తలపై ధరించి ప్రదక్షిణలు చేశారు. అనంతరం జరిగిన ఎన్నికల ప్రచార సభలో బాలనాగిరెడ్డి మాట్లాడుతూ ఇటీవల ఎమ్మిగనూరులో జరిగిన ప్రజాగళంసభలో చంద్రబాబు తమపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. చంద్రబాబు, ఆయన తనయుడు లోకేష్ తాటాకు చప్పుళ్లకు భయపడే వంశం రాంపురం రెడ్డి సోదరులది కాదని హెచ్చరించారు.

త్వరలో జరగనున్న ఎన్నికల్లో మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డికి పెద్దకడబూరు మండలం నుండి 15 వేలు మెజారిటీ ఇస్తామని వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి హామీ ఇచ్చారు. జగన్ సంక్షేమ పథకాల ద్వారా మండలంలోని వివిధ గ్రామాలలో రాజకీయాలకు అతీతంగా 90 శాతం ఇళ్లకు లబ్ధి చేకూరిందని, ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, రైతులు, యువత వైసీపీ అండగా ఉన్నారని, అందుకే మంత్రాలయం నియోజకవర్గంలో వైసీపీకి అత్యధిక మెజారిటీ సాధించి పెడతామని ధీమా వ్యక్తం చేశారు.

రూ. 91 లక్షల నగదు స్వాధీనం

విశాలాంధ్ర-బనగానపల్లె: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి, డోన్ డిఎస్పి సూచనలతో బనగానపల్లె సీఐ గంటా సుబ్బారావు తనిఖీలు చేపట్టిగా పసుపుల గ్రామం వద్ద తెల్లవారు జామున మూడు గంటల సమయంలో ప్యాపిలి నుండి బనగానపల్లెకు వచ్చు రహదారిలో పసుపుల గ్రామం వద్ద మినీ లారీలో నగదు 91,00,000 రూపాయలు ఉండగా సరైన పత్రాలు లేకపోవడంతో నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ గంటా సుబ్బారావు తెలిపారు.

వైఎస్ షర్మిలను కలిసిన మంత్రాలయం కాంగ్రెస్ నేత

విశాలాంధ్ర-పెద్దకడబూరు : ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలను మంత్రాలయం తాలూకా కాంగ్రెస్ నేత కంబదహాల్ గ్రామానికి చెందిన గోవర్ధన్ రెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రాలయం ఎమ్మెల్యే సీటు తనకు కేటాయించాలని గోవర్ధన్ రెడ్డి కోరారు.కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 9 గ్యారెంటీ పథకాలను అమలు చేసి పేదల సంక్షేమం అందిస్తామని తెలిపారు కాంగ్రెస్ పార్టీతోనే బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి సాధ్యమన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వాదించాలని కోరారు. ఈయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంతారెడ్డి, పురుషోత్తం రెడ్డి, లక్ష్మి రెడ్డి, సత్య రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రమేష్, బ్రహ్మానందరెడ్డి, నాగేష్ తదితరులు ఉన్నారు.

ఒలంపియాడ్ కాంపిటేషన్లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రభంజనం

విశాలాంధ్ర-నందికొట్కూరు: ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ కాంపిటీషన్ పోటీలలో శ్రీ చైతన్య విద్యార్థులు ప్రభంజనం సృష్టించడం జరిగిందని ప్రిన్సిపల్ దీప గురువారం విలేకరులకు తెలిపారు. శ్రీచైతన్య పాఠశాలలో నిర్వహించిన పోటీలలో విద్యార్థులు నైపుణ్యాన్ని చాటుకొని గెలుపొందడంతో ప్రిన్సిపల్ చేతుల మీదుగా బహుమతులను అందుకున్నారు. గెలుపొందిన విద్యార్థులను అభినందిస్తూ మొదటి బహుమతి నహీదా నూర్ రెండవ బహుమతి భువన శ్రీ మూడవ బహుమతి మయిర నాలుగవ బహుమతి రూప ఐదవ బహుమతి షాషా, ఆనందులు అందుకున్నారు. వీరితోపాటు 21 మందికి స్పెషల్ గిఫ్ట్స్ మరియు 264మందికి గోల్డ్ మెడల్స్ సర్టిఫికెట్స్‌ను విద్యార్థులు కైవసం చేసుకున్నారన్నారు. ఇటువంటి బహుమతులను విద్యార్థులు మరెన్నో కైవసం చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం సురేష్, ఆర్ ఐ చౌదరి, అకాడమిక్ కోఆర్డినేటర్ రమణ, అకాడమిక్ డీన్ ఉమామహేశ్వర రావు, ఏవో గోపాల్ రెడ్డి మరియు ఒలంపియాడ్ ఇంచార్జిలు పాల్గొన్నారు.

జగన్ రాక్షసపాలన అంతం కావాలంటే బాబు సీఎం కావాలి

విశాలాంధ్ర-నంద్యాల: రాష్ట్రంలో జగన్ రాక్షసపాలన అంతం కావాలని, చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే పేదల జీవితాలు బాగుపడతాయని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం టీడీపీ నంద్యాల అసెంబ్లీ అభ్యర్థి ఫరూక్ కార్యాలయంలో 28 వార్డు వైసీపీ నాయకులు జానీ ఆధ్వర్యంలో వందలాది మంది వైసీపీ నాయకులు, కార్యకర్తలు బైరెడ్డి, ఫరూక్ ల సమక్షంలో టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా బైరెడ్డి మాట్లాడుతూ నంద్యాల పేదప్రజలకు ఇంటి స్థలం, పక్కా గృహం అందాలంటే నంద్యాల ఎంపీగా బైరెడ్డి శబరి, ఎమ్మెల్యేగా ఫరూక్‌ను గెలిపించుకోవాలని కోరారు. జగన్ ప్రభుత్వం అన్నిరంగాల్లో విఫలం అయిందని, ప్రజల ఆస్తులకు రక్షణలేదని, ఈదోపిడీపాలన పోవాలని పిలుపునిచ్చారు. ఫరూక్ మాట్లాడుతూ వందలాది మంది వైసీపీని వీడి టీడీపీలో చేరడం అభినందనీయమని పార్టీలో చేరిన జానీతో పాటూ అందరికి సముచిత స్థానం ఉంటుందని భరోసా ఇచ్చారు.

ముస్లిం మైనార్టీల సంక్షేమ అభివృద్ధి లక్ష్యం..!

విశాలాంధ్ర - చిప్పగిరి: ముస్లిం మైనార్టీల సంక్షేమ అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని మండల కో-ఆప్షన్ మెంబర్ సర్వర్‌ఖాన్ అన్నారు. గురువారం మండల కేంద్రమైన చిప్పగిరిలోని ఆయన స్వగృహంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలు కూటమితో ప్రజలను మభ్య పెట్టేందుకే జతకట్టయని ఆరోపించారు. ముస్లిం మైనార్టీల సంక్షేమాభివృద్ధికి సీఎం వైయస్ జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అందించడం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీకి ఓటేస్తే భారతీయ జనతాపార్టీకి ఓటు వేసినట్లేనన్నారు.ముస్లిం మైనార్టీ కుటుంబాలు అభివృద్ధి చెందాలన్నా, నియోజకవర్గ వైసీపీఅభ్యర్థి విరుపాక్షికి మద్దతుగా నిలవాలన్నారు. నియోజకవర్గంలో దాదాపు 36 వేలు ఓట్లు ముస్లిం మైనార్టీలు కలిగి ఉన్నామన్నారు. నియోజక వర్గం లోని ముస్లిం మైనార్టీ సభ్యులందరూ కలిసికట్టుగా ఉంటూ ఐకమత్యంతో మరో మారు వైసీపీ అభ్యర్థి విరుపాక్షిని గెలిపించుకో వాలన్నారు.ఈసమావేశంలో ముస్లిం మైనార్టీ నాయకులు సత్తార్ ఖాన్,ఖాదర్‌బాష, సుభాన్, షబ్బీర్,రసూల్, వెంకట్రాముడు, రఘు పాల్గొన్నారు.

ఇంటి దగ్గరే పెన్షన్లు ఇవ్వాలి

విశాలాంధ్ర-పత్తికొండ: ఇంటి దగ్గరికే వచ్చి పెన్షన్లు ఇవ్వాలని బిజెపి కిషన్ మోర్చా అసెంబ్లీ ఇన్చార్జి సిసి. రంగన్న, కోకన్వీనర్ గోవర్ధన్ నాయుడు లు డిమాండ్ చేశారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ దస్తగిరికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఏప్రిల్ కు సంబంధించిన పెన్షన్లను సచివాలయ సిబ్బంది ఇంటి దగ్గరికే వెళ్లి పంపిణీ చేయాలని ఆదేశాలు జారీ చేసినా సచివాలయ సిబ్బంది మాత్రం పత్తికొండ పట్టణంతోపాటు, మండలంలో వృద్ధాప్య,వికలాంగుల, వితంతువుల పెన్షన్లు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. ప్రస్తుతం 40 డిగ్రీల పైన ఉష్ణోగ్రతలు పెరిగిపోయాయని వృద్ధులు, వికలాంగులు సచివాలయాల దగ్గరికి వచ్చి పెన్షన్లు తీసుకోవాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇప్పటికైనా ఏమాత్రం ఆలస్యం చేయకుండా పెన్షన్లు పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు భాస్కర్, కరణం నరేష్, లక్ష్మణ స్వామి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు పెత్తందార్లకు జరుగుతున్న యుద్ధం- ఎమ్మెల్యే శిల్పా రవి

విశాలాంధ్ర-నంద్యాల రూరల్ : రాష్ట్రంలో పేదలకు పెత్తందార్లకు జరగనున్నా ఎన్నికల యుద్ధంలో మంచి చేసిన మీ బిడ్డ శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డికి ఫ్యాను గుర్తుకు ఓటువేసి గెలిపించాలని అలాగే ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డికి అండగా నిలవాలని మీ అందరి చల్లని ఆశీర్వాదాలు అందించాలని ఎమ్మెల్యే కోరారు. గురువారం నంద్యాల మండలం పెద్ద కొట్టాల గ్రామంలో వైసిపి నాయకుడు శీలం శివ నాగిరెడ్డి ఆధ్వర్యంలో శిల్పా రవిరెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి మాట్లాడుతూ...వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో 3సంవత్సరాల కాలంలో పెద్ద కొట్టాల గ్రామంలో 1కోటి 70 లక్షల అభివృద్ధి పనులను చేపట్టామని, భవిష్యత్తులో మరింత అభివృద్ధి చేపడతామని తెలిపారు. పట్టణాలలో మాదిరిగానే గ్రామాల్లో పార్క్ ల నిర్మాణం చేపట్టేందుకు, అలాగే గ్రామంలోని వాల్మీకి దేవాలయం కాంపోండ్ వాల్ నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో సచివాలయం, ఆర్బీకే, నాడునేడు ద్వారా పాఠశాలల నిర్మాణాలు, విద్యుత్ స్తంబాలు, త్రాగునీటి సరఫరాకు 87 లక్షల వ్యయంతో నీటి సమస్య పరిష్కారం, జగనన్న ఇళ్ల నిర్మాణాలు, అంగన్వాడీ కేంద్రాలను నిర్మించామని, అలాగే మౌలిక సదుపాయాలు, అర్హులైన అందరికి సంక్షేమ పథకాలను అందించామన్నారు. ఇంత మంచి చేసిన మీ బిడ్డ జగనన్నను, నంద్యాల ఎమ్మెల్యేగా, ఎంపీ గా పోటీ చేస్తున్న తమను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలను ఒక్కసారి, రెండుసార్లు, మూడుసార్లు మోసం చేశారని, ఇక ప్రజలు నాల్గోసారి మోసం పోయేందుకు సిద్ధంగా లేరని తెలిపారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రతి ఇంటికి తిరిగి ప్రజల బాగోగులు తెలుసుకున్నామని, సచివాలయం, వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రజా సేవలను సులభతరం చేశామన్నారు. ఇంటి వద్దకే అన్ని సంక్షేమ పథకాలను అందించే ఏర్పాటును చేపట్టామని తెలిపారు. అయితే చంద్రబాబు వాలంటీర్లపై కక్షకట్టి అవ్వాతాతలకు, దివ్యాంగులకు, వితంతువులైన అక్కా చెల్లెమ్మలకు పెన్షన్ అందించేందుకు అడ్డుపడి ఎన్నికల కమిషన్ కు ఫిర్యాధులు చేయించారని తద్వారా వీరంతా ఎండకు వెళ్లి పెన్షన్లు పొందేందుకు తీవ్ర ఇబ్బందులు గురి అవుతున్నారు. వాలంటీర్ వ్యవస్థ తిరిగి పునరుద్దరించబడాలి అంటే ప్రతి ఒక్కరు వైఎస్సార్సీపీకి అండగా నిలవాలని, మద్దతు పలకాలని కోరారు. పేద పిల్లలకు ఇంగ్లీష్ మీడియం చదువులు వద్దని కేవలం స్థితి మంతుల పిల్లలకే ఇంగ్లీష్ మీడియం చదువులు ఉండాలన్న దురుద్దేశంతో చంద్రబాబు పేదలపై వివక్ష చూపారని ప్రజలు గ్రహించాలని తెలిపారు. రాష్ట్రంలో మీ బిడ్డ జగనన్న చేస్తున్న మంచి పనుల దృష్ట్యా ఎన్నికల్లో ఢీ కొట్టడానికి అనేక పార్టీలతో పొత్తులు పెట్టుకొని ఏకమై రావడాన్ని గ్రహించాలని, మంచి చేసిన జగనన్న ఎంత భలవంతుడో అర్థం అవుతుందన్నారు. వీరి ప్రయత్నాలను అందరం కలిసి చిత్తు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో రవికుమార్ రెడ్డి శివారెడ్డి రాయపు రెడ్డి, శంకర్ రెడ్డి (బుజ్జి)సర్పంచ్ వెంకట రాముడు నంది నాగేశ్వరరావు, బోరెడ్డి సర్వేశ్వర్ రెడ్డి,శీలం బ్రదర్స్, బొరెడ్డి బ్రదర్స్, మార్కెట్ యార్డ్ చైర్మన్ మహేశ్వర రెడ్డి,నంద్యాల మండల అధ్యక్షుడు, శెట్టి ప్రభాకర్, ఏపీ ఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ బసవేశ్వర రెడ్డి, శ్రీనివాసరెడ్డి వైసిపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ప్రారంభమైన కాంగ్రెస్ పార్టీలోకి వలసలు

విశాలాంధ్ర-ఆదోని రూరల్ : కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు, గతంలో చేసిన అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని, ప్రస్తుత ఎన్నికల్లో ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను కు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ వైపు ప్రజలు వలసలు వచ్చేందుకు ఆరంభమైందని నియోజకవర్గ బాధ్యులు నీలకంతప్ప పేర్కొన్నారు.గురువారం ముస్లిం మైనార్టీ సీనియర్ నాయకులు జాఫర్ రహీం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. జాఫర్ రహీమ్ ను నియోజకవర్గ బాధ్యులు నీలకంటప్ప, జిల్లా ఉపాధ్యక్షులు దిలీప్ దోక పార్టీ కండువా వేసి సాధారంగా ఆహ్వానించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి నీలకంతప్ప,దిలీప్ దోక మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సముద్రం లాంటిదని ఎవరైనా పార్టీలో చేరవచ్చని కార్యకర్తల పైన నాయకుల పైనైన కాంగ్రెస్ పార్టీ తల్లి పాత్రను పోషిస్తూ సమానంగా గౌరవాన్ని దక్కించే విధంగా సిద్ధాంతాలు కట్టుబడి ఉన్నాయన్నారు. దేశంలో రాష్ట్రంలో జరుగుతున్న నియంత పాలన వ్యతిరేకిస్తూ ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపడం హర్షించదగ్గ విషయమన్నారు. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పార్టీ బలోపేతం కోసం సైనికుల కృషి చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి జాఫర్ రహీం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఏది ఆశించకుండా స్వచ్ఛందంగా చేరడం జరిగిందని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ పార్టీ తల్లి లాంటిదని, త్వరలో జరగబోయే లోక్సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో సీట్లు గెలుపొంది రాహుల్ గాంధీని ప్రధాని చేసుకోవడమే ప్రధాన అజెండాగా మలుచుకోవడం జరుగుతుందన్నారు. రాహుల్ గాంధీకి బాసడగా నిలిచేందుకే నిర్ణయం తీసుకున్నట్లు చెప్పుకొచ్చారు. దేశంలో మోడీ పాలనతో ఆర్థిక వ్యవస్థ పూర్తి స్థాయిలో కుదేలైందని, బ్యాంకులలో పెట్టుబడిదారుల మూడున్నర కోట్ల అప్పులు మోడీ ప్రభుత్వం మాఫీ చేసిందని, సామాన్య ప్రజలు సొంత ఇంటిని అయికం పెట్టి లోన్ తీసుకుంటే నిర్ణీత గడువు లోపు చెల్లించకపోతే సీజ్ చేసి వేలం వేయడం జరుగుతుందని, మోడీ ప్రభుత్వం కార్పొరేట్ పెట్టుబడిదారుల కొమ్ము కాస్తున్నారని అగ్రహ వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వైసిపి టిడిపి పార్టీలో కేసుల కోసం, అవసరాల కోసం బిజెపి పార్టీతో చేతులు కలిపి పబ్బం కడుక్కోవడమే కాకుండా ప్రజలను నిట్టనిర్వానా మోసం చేస్తున్నారని విమర్శించారు. త్వరలో జరగబోయే ఎలక్షన్లలో ఇండియా కూటమి 350 లోక్సభ సీట్లు గెలుపొంది రాహుల్ గాంధీని ప్రధాని చేసుకోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. "కాంగ్రెస్ లవ్ దేశ్ బచావో" అనే నినాదంతో ప్రజల్లోకి నినాదాన్ని తీసుకెళ్లడం జరుగుతుందని చెప్పుకొచ్చారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు మారుతిరావు, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు సాయినాథ్,ఫరూక్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు మాణిక్యరాజు తదితరులు పాల్గొన్నారు.

తిరిగి వైసీపీ గూటికి చిట్యాల గ్రామస్తులు

నేడు : ఎమ్మెల్యే శ్రీదేవి ఆధ్వర్యంలో... నాడు: ఎమ్మెల్యే అభ్యర్థికేఈ శ్యాంబాబు ఆధ్వర్యంలో

విశాలాంధ్ర-కృష్ణగిరి: వైసీపీలో ఉన్న చిట్యాల నక్క నాగరాజు మరి కొంతమంది వైసిపి కార్యకర్తలు వైసిపి ప్రభుత్వ పరిపాలన బాగాలేదంటూ చంద్రబాబు పాలన కావాలంటూ గత పది రోజుల క్రితం టిడిపిలో నక్క నాగరాజు తో పాటు ఆయన అనుచరులు బోయ రవీంద్ర, బోయ సాయికుమార్, బోయ మద్దిలేటి, బోయ నాయుడు, నక్కరవి మరి కొంతమంది భారీగా కాన్వాయ్ తో వెళ్లి కేఈ సొంత గ్రామమైన కంబాలపాడులో పత్తికొండ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కేఈ శ్యాంబాబు సమక్షంలో చేరారు. అయితే ఏమైందో ఏమో కానీ గురువారం పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవి సమక్షంలో మరల వైసిపి గూటికి నక్క నాగరాజు తో పాటు మరి కొంతమంది వైసిపి కండువా కప్పుకుని చేరారు. ఈ విషయాన్ని తెలుసుకున్న మండల టిడిపి కార్యకర్తలు నాయకులు ప్రజలు ఒక్కసారిగా షాక్ గురయ్యారు. ఏమిటి మన వెంట మూడు రోజులు టిడిపి ప్రచారంలో పాల్గొని సడన్ గా పార్టీ మారడం ఏమైందని టిడిపి కార్యకర్తలు చర్చించుకుంటున్నారు. గత మూడు రోజుల క్రితం క్రిష్ణగిరి గ్రామస్తులు వైసీపీ నుండి టిడిపిలో ఉదయం శ్యాం బాబు సమక్షంలో చేరారు. మధ్యాహ్నం మరల ఎమ్మెల్యే శ్రీదేవి సమక్షంలో వైసిపి కండువా కప్పుకున్నారు. రాజకీయాలు పరిణామాలు ఎప్పుడు ఎలా మారవుతాయో ఎవరు ఎప్పుడు ఏ పార్టీలో ఉంటారో తెలియని పరిస్థితిలో అభ్యర్థులు తలలు పట్టుకుంటున్నారు. మే 13వ తేదీ జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఇరువురి అభ్యర్థులకు ఓటర్ల తీర్పు ఏ విధంగా ఉంటుందో వేచి చూడాల్సిందే.

నెలాఖరులో వైవా పరీక్షలు

విశాలాంధ్ర- కర్నూలు ఎడ్యుకేషన్:రాయలసీమ విశ్వవిద్యాలయం పరిధిలోని డిగ్రీ ఆరో సెమిస్టర్ రెగ్యులర్ ఇంటర్నిటీ విద్యార్థులకు ఈనెల చివరి వారంలో వైవా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు యూనివర్సిటీ ఆచార్య బి.సుధీర్ ప్రేమ్ కుమార్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిగ్రీ రెండు నాలుగు సెమిస్టర్ రెగ్యులర్ మరియు సప్లమెంటరీ ఆరవ సెమిస్టర్ సప్లిమెంటరీ పరీక్షలను మే మొదటి వారంలో నిర్వహిస్తామన్నారు. సార్వత్రిక ఎన్నికల నేపథంలో డిగ్రీ పీజీ కోర్సులకు సంబంధించి వివిధ విషయాలపై యూనివర్సిటీ అధికారులతో కాన్ఫరెన్స్ హాల్లో ఆయన సమీక్ష నిర్వహించారు టీజీ మరియు ఇంజనీరింగ్ కోర్సుల అకాడమిక్ క్యాలెండర్ ను గూర్చి సమయంగా నిర్ణయిస్తామన్నారు ఈ సమావేశంలో యూనివర్సిటీ రెక్టర్ ఆచార్య ఎన్ టి కే నాయక్ రీస్ట్రార్ డాక్టర్ నాగుల అంకన్న సి డి సి డి ఆచార్య సి వి కృష్ణారెడ్డి ఎగ్జామినేషన్ సుందర అకాడమీ ఆచార్య ఆర్ భరత్ కుమార్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై హరి ప్రసాద్ రెడ్డి కంట్రోలర్ ఎగ్జామినేషన్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కానాలలో గడ్డివాముల దగ్ధం

విశాలాంధ్ర-నంద్యాల రూరల్ : నంద్యాల మండల పరిధిలోని కానాల లో దూదేకుల శ్రీనివాసులు అనే వ్యక్తి ప్రమాదవశాత్తు గడ్డివాములు దగ్ధమయ్యాయి. దీంతో గడ్డివాములు దగ్ధం అవడం వల్ల పశువులకు తీవ్ర ఇబ్బంది పడుతున్నాయి. ముఖ్యంగా గడ్డివాములతో పాటు ఇల్లు దెబ్బతిన్నాయి. ఇంట్లోనే వస్తువులు నగదు మంటల్లో కాలిపోయాయి. సమాచారం తెలుసుకున్న ఫైర్ స్టేషన్ అధికారులు మంటలు అర్పుతున్నారు.

కాలినడకన వెళ్ళు కన్నడ భక్తులకు అన్నదానం

విశాలాంధ్ర-నందికొట్కూరు: నందికొట్కూరు పట్టణంలోని శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయ ఆవరణం నందు తొగట వీర క్షత్రియులు మరియు ఇతరుల సహకారంతో గత మూడు రోజుల నుంచి కాలినడకన శ్రీశైలం వెళ్ళు కన్నడ భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని దేవాలయ పాత కమిటీ గౌరవ అధ్యక్షులు కొప్పుల సత్యనారాయణ, కొరముట్ల రవీంద్రబాబు గురువారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నాలుగు రోజుల నుంచి కాలినడకన వచ్చే కర్ణాటక భక్తులకు ప్రతిరోజు ఉదయం ఆరు గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు అన్నదానం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ విధంగా ప్రతి సంవత్సరం కన్నడ భక్తులకు ఏర్పాటు చేస్తున్నామని,ఈఅన్నదాన కార్యక్రమానికి సహకరించిన వారు వేణుగోపాల్, రాము, పూజారిబాబు, శ్రీనివాసులు, కొప్పుల లక్ష్మీదేవి, ప్రసాద్ వీరందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

వాలంటీర్ల వ్యవస్థ కొనసాగిస్తాం

విశాలాంధ్ర -ఉయ్యాలవాడ: తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వాలంటీర్ల వ్యవస్థ కొనసాగిస్తామనిటీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమా అఖిలప్రియ అన్నారు. గురువారం మండలంలోని నర్సిపల్లిలో వెంకటేశ్వరరెడ్డి, పెద్ద తిమ్మారెడ్డి, చిన్న తిమ్మారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, పల్లె వెంకట సుబ్బారెడ్డి, పల్లె కొండారెడ్డి, పల్లె వెంకట శివరామ సుబ్బారెడ్డి, రాముడు, రఫీ, ముల్లాభాషతోపాటు 30 కుటుంబాలు బీజేపీ, వైసీపీలో నుండి తెలుగుదేశం పార్టీలోకి చేరడంతో వీళ్ళందరికీ అఖిలప్రియ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికారపార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీ అధికారంలోకొస్తే వాలంటీర్లను తీసివేస్తామని తప్పుదోవ పట్టిస్తున్నార న్నారు. చంద్రబాబు సీఎం అయిన తర్వాత రూ. 4వేలకు పెన్షన్ పెంచి ఇంటి వద్దనే పంపిణీ చేస్తామన్నారు. రాక్షస పాలన నచ్చకే టీడీపీలో చేరుతున్నారన్నారు. కార్యక్రమంలో బోరెడ్డి రాజశేఖర్ రెడ్డి, కూడాల నారాయణరెడ్డి, మారంరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, నూక చంద్రశేఖర్ రెడ్డి, గుండ్లకుంట జయన్న, వేణుగోపాల్ రెడ్డి, అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీ అభ్యర్థి టి.జి.భరత్

కర్నూలు:వాలంటీర్‌వ్యవస్థకు తెలుగుదేశం పార్టీ వ్యతిరేకం కాదని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి.భరత్ అన్నారు. ఆయన తన కార్యాలయంలో మాట్లాడుతూ తమ పార్టీ రాజకీయాలు చేసే వాలంటీర్లకు మాత్రమే వ్యతిరేకమని చెప్పారు. రాబోయే మా ఎన్డీఏ ప్రభుత్వం వాలంటీర్లకు న్యాయం చేస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులే పింఛన్లు పంపిణీ చేయాలని ఎన్నికల సంఘం స్పష్టం చేసిందన్నారు. సచివాలయ ఉద్యోగుల ద్వారా పింఛన్లను పంపిణీ చేయించాలని టి.జి భరత్ పేర్కొన్నారు. పేదలు, వృద్ధులు, వికలాంగులకు ఇచ్చే పింఛన్ల విషయంలో రాజకీయాలు చేయడం మంచి పద్ధతి కాదని చెప్పారు. 2014లో చంద్రబాబు సీఎం అయిన తర్వాత రూ. 200 ఉన్న పింఛన్‌ను రూ.2 వేలకు పెంచినట్లు తెలిపారు. ఇప్పుడు మళ్ళీ తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత రూ. 4 వేలు పింఛన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. పింఛన్ల పంపిణీ విషయంలో రాజకీయాలు చేయడం కరెక్టు కాదన్నారు.

వాలంటీర్ వ్యవస్థకు టీడీపీ వ్యతిరేకం కాదు

కల్లూరు: వాలంటీర్ వ్యవస్థకు తెలుగుదేశం పార్టీ వ్యతిరేకం కాదని.నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు పార్వతమ్మ అన్నారు. ఈ మేరకు బుధవారం 41వ వార్డు వీకర్ సెక్షన్ కాలనిలో కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాలంటీర్ వ్యవస్థకు తెలుగుదేశం పార్టీ వ్యతిరేకం కాదుఅని రాజకీయాలు చేసే వాలంటీర్లకు టీడీపీ వ్యతిరేకం, వాలంటీర్లకు రాబోయే ఎన్డీఏ ప్రభుత్వం న్యాయం చేస్తుంది.వాలంటీర్లను రెచ్చగొట్టడం ద్వారా వైఎస్సార్సీపీ రాజకీయంగా లబ్ధి పొందాలని చూస్తోందని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులే పింఛన్లు పంపిణీ చేయాలని, పూర్తిస్థాయి ఉద్యోగులు కాని వాలంటీర్లతో కాదని ఎన్నికల సంఘం స్పష్టం చేసిందన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో 1.26 లక్షల మంది సిబ్బంది ఉన్నారు. గ్రామంలో సగటున 45 మంది పింఛన్ హోల్డర్లు ఉన్నారు. రోజుకు 20 పింఛన్లు ఇస్తే ఇంటింటికీ వెళ్లి రెండు రోజుల్లో మొత్తం పింఛన్ల పంపిణీ ప్రక్రియ పూర్తవుతుందని గుర్తు చేశారు. పేదలు, వృద్ధులు, వికలాంగుల పింఛన్లతో జగన్ రెడ్డి కొత్త డ్రామా ఆడుతున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.